


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 05 మార్చి 2026

పేజీలు 14


## బ్రహ్మ గరుడ వాహనంపై

# ఖాద్రి నృసింహుడు




ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో బుధవారం రాత్రి బ్రహ్మ గరుడసేవ వాహనంపై శ్రీవారు తిరుమాడ వీధుల్లో భక్తులకు స్వామివారు దర్శన మిచ్చారు. శ్రీవారి అలంకరణను చేసి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన అనంతరం స్వామి వారిని బ్రహ్మ గరుడ వాహనంపై ఆశీనులు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. శ్రీవారిని భక్తులు దర్శించుకుని పునీతులయ్యారు. యాగశాలలో నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన పూర్తి చేసిన అనంతరం మంటపోత్సవానికి స్వామి వారిని తీసుకొచ్చారు. ఆచార్య రిత్వికులు బ్రహ్మ గరుడ వాహనంపై స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు.

**కదిరి, మేజర్ న్యూస్**



బ్రహ్మ గరుడ వాహనంపై ఉన్న స్వామి వారిని చూసి భక్తులు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గోవిందా.. గోవిందా... అంటూ మొక్కలు తెచ్చుకున్నారు. పక్షం రోజుల పాటు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలు దేవ దేవతలు నిర్వహిస్తారని ప్రతీతి. బ్రహ్మ గరుడోత్సవం రోజు (కదిరి పున్నమి) స్వామి వారి ఇలవేల్పులు ఆలయంలో ఒక్క పొద్దులు (ఉపవాస దీక్షలు) ఉంటూ మొక్కలు తీర్చుకున్నారు. బ్రహ్మ గరుడోత్సవానికి డిపి నారాయణప్ప శెట్టి, రెడ్డమ్మ, కుటుంబ సభ్యులు, బేరి వర్తకులు కుటాగుల్ల ఉభయ దారులుగా వ్యవహరించారు.

03

గోవిందా.. గోవిందా ..అంటూ మొక్కులు తీర్చుకున్న భక్తులు

- వేలాదిగా తరలివచ్చిన స్వామి ఇలవేల్పులు
- తూర్పు రాజగోపురం కింద స్వామి వారికి మహా మంగళ హారతి ఇచ్చిన ఆచార్య రుత్వికులు
- తలనీలాల సమర్పణకు పోటెత్తిన భక్తులు
- భక్తులతో కిటకిటలాడిన తిరుమాడ వీధులు
- ఆకట్టుకున్న చిన్నారుల నాట్య ప్రదర్శన



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్యాం ప్రసాద్

## జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాను ఆధ్యాత్మికంగా, పర్యాటక రంగంగా ప్రపంచ పటంలో నిలిపేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భారద్వాజ్ తో కలిసి విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నిపుణులతో కలిసి జిల్లా అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో విజయవాడ ఎస్పిఏ ప్రతినిధులు ప్రొఫెసర్ డాక్టర్ అనిల్ కుమార్ చిలకపాటి, డాక్టర్ అర్పన్ పాల్ సింగ్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలను వివరించారు: 1.పుట్టపర్తి పరిసర ప్రాంతాలను పర్యావరణ–ఆధ్యాత్మిక హబ్‌గా తీర్చిదిద్దడం. 2.బుక్కపట్నం చెరువులో శ్రీ సత్యసాయి బాబా వారి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం 3.పుట్టపర్తికి ఔటర్ రింగ్ రోడ్, గ్రోత్ కారిడార్ల నిర్మాణంపై సాధ్యాసాధ్యాల అధ్యయనం. 4.అడ్వెంచర్ టూరిజం అభివృద్ధి, గిన్నిస్ బుక్ రికార్డు పొందిన తిమ్మమ్మ మర్రిమాను ఖ్యాతిని ప్రపంచనికి

మిగతా 3లో

## పేదల కోసం తలారి రంగయ్య

తపన స్ఫూర్తిదాయకం.. వైయస్ జగన్



రచ్చబండలో 114చెరువులు తీర్మానించాం

జగన్ ఆశీస్సులతో ప్రజల పక్షాన పోరాడుతాం - మాజీ ఎంపీ తలారి రంగయ్య

04

## హెల్మెట్ ధరించండి..

## జర్నలిస్టులు ప్రాణాలను కాపాడుకోండి

జర్నలిస్టులకు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్



05



## మెరుగైన పారిశుధ్య సేవలను అందించాలి..

**మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంత్ రావు..**

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని రోజువారి పారిశుధ్య పనులు పర్యవేక్షణలో భాగంగా కమీషనర్ జస్వంత రావు సుభాష్ రోడ్డు లో జరుగుతున్న రోడ్ల పరిశుభ్రత పనులను పరిశీలించారు. అనంతరం రాజు రోడ్డు ఆర్టీసీ బస్టాండు గుత్తి రోడ్డు రహదారులలో జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయడంతో పాటు కాలువల చుట్టుపక్కన ఉన్నటువంటి పిచ్చి మొక్కలను కూడా తొలగించే విధంగా సంబంధిత శానిటేషన్ సెక్రటరీలు శానిటేషన్ ఇన్స్పెక్టర్లు పర్యవేక్షించుకోవాలని కమిషనర్ ఆదేశించారు. చంద్ర హాస్పిటల్ రోడ్డు సైఫుల్లా బ్రిడ్జ్, రామచంద్ర నగర్, తపోవనం నుండి బళ్లారి బైపాస్ రోడ్డుకు ఉన్నటువంటి సర్వీస్ రోడ్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. సర్వీస్ రోడ్లలో ఉన్నటువంటి చెత్తకుప్పలను రోడ్డు శుభ్రత పిచ్చి మొక్కలను తొలగించే విధంగా సంబంధిత శానిటేషన్ సెక్రటరీలు మొదటి సర్కిల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పర్యవేక్షించుకోవాలని

మిగతా 3లో

## ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లపై వేటు




డబ్బులు వసూలు చేశారంటూ సస్పెండ్ చేసిన మెడికల్ కళాశాల ప్రిన్సిపల్

పర్మనెంట్ పేరుతో బురిడీ కొట్టించారని నివేదిక

నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిన ముగ్గురు కేటుగాళ్లకు సస్పెండ్ ఉత్తర్వులను బుధవారం గుట్టుచప్పుడు కాకుండా అందించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిధిలో ప్రస్తుతం ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేపిస్తామని భారీ ఎత్తున డబ్బులను వసూలు చేశారు.

**అనంతపురం, మేజర్ న్యూస్**

ఏకంగా కోటి రూపాయల వరకు లావాదేవీలు నిర్వహించాలని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన మూర్తి బాలరాజు తోపాటుగా రవి అనే ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. కనీసం విద్యార్హత కూడా లేని వారితో కూడా వారిని పరనెంట్ చేయిస్తామని భారీ మొత్తంలో డబ్బులను వసూలు చేశారని దీనికి సంబంధించిన సమగ్ర నివేదిక ఆధారంగా వారిపై చర్యలు తీసుకున్నట్లుగా ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపిన కమిటీ ఆధ్వర్యంలో వీరిని సస్పెండ్ చేశారని నివేదికలు అందించారు.

02

## ఆర్ట్స్ కళాశాలలో 6న ప్రాంగణ నియామకాలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ (ప్రాంగణ నియామకాలు) నిర్వహిస్తున్నట్లు ఆర్ట్స్ కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్, జేకేసి కోఆర్డినేటర్ టీ.జీవన్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆర్ఎల్ ఫైన్ కెమ్ ప్రైవేట్ లిమిటెడ్, హిందూపురం కంపెనీవారు ఈ నెల 6న ఉదయం 10.00 గంటలకు డిగ్రీలో కెమిస్ట్రీ, పీజీ కెమిస్ట్రీ చదివిన విద్యార్థులు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చును. బీఎస్సీలో కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా చదివిన విద్యార్థులకు కంపెనీ వారు ముందుగా ఒక రాత పరీక్ష తర్వాత ఇంటర్వ్యూ కండక్ట్ చేస్తారు. జీతము సంవత్సరానికి రూ.2,50,000, వసతి, భోజనము కంపెనీ కల్పిస్తుంది, ఉద్యోగము హిందూపురంలో చేయాల్సి ఉంటుంది. డిగ్రీలో కెమిస్ట్రీ, పిజి కెమిస్ట్రీ చదివిన విద్యార్థులు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చు అని, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదివిన విద్యార్థులకు క్వాలిటీ కంట్రోల్లో నియమించే అవకాశం ఉంది డిగ్రీలో ఫైనల్ ఇయర్, 6సెమిస్టర్లో చదువుతున్న విద్యార్థులు, ఎంఎస్సీ కెమిస్ట్రీ 4వ సెమిస్టర్ విద్యార్థులు కూడా ఇంటర్వ్యూ హాజరు కావడానికి అర్హులే. ఆసక్తిగల విద్యార్థులు మరిన్ని వివరాలకై 94408736382 సంప్రదించాలన్నారు.

## అగ్గి ప్రమాదంలో పశుగ్రాసం దగ్ధం.. దాదాపు రూ.1.50లక్షలు నష్టం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోనాపురం గ్రామంలోని వడ్డే పెద్దన్న కి చెందిన పశుగ్రాసం (వరిగడ్డి వేరుశెనగ పొట్టు) కరెంట్ షాక్ సర్క్యూట్ తో గడ్డివాము దగ్ధమైన సంఘటన బుధ వారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు మేరకు పశువుల మేత కోసం ఉంచిన గడ్డివాముకి విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో నిప్పులు పడడంతో గడ్డి వాముకు మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కలకు మంటలు వ్యాప్తి చెందకుండా ఆర్పడానికి ప్రయత్నించిన మంటలు అదుపులోకి రాకపోవడంతో కళ్యాణదుర్గం అగ్నిమాపక కార్యాలయముకు సమాచారం తెలుపగా అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు వ్యాప్తి చెందకుండా మంటలు నార్పడం జరిగింది. అప్పటికే దాదాపు ఒకటిన్నర లక్ష రూపాయలు విలువ గల గడ్డి, పొట్టు అగ్ని కి ఆహుతి అయిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ







బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలను ఎంపీపీ పెద్దన్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ఎంపీపీ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఇష్టంగా కష్టపడి చదివి పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ నాగరత్నబాయి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప తాండలో హోళీ పండుగ వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలో బెలుగుప్ప తండా గ్రామంలో గిరిజన గ్రామ ప్రజలు ఘనంగా హోళీ పండుగ బుధవారం జరుపుకున్నారు. బెలుగుప్ప తాండ గ్రామంలో గిరిజన యువకులు, యువతులు, మహిళలు రంగులు కలిపిన నీటిని ఒకరుపై ఒకరు చల్లుకుంటూ, హోళీ పండగను ప్రేమ, ఐక్యత మరియు సంతోషాన్ని విస్తరించేలా, ఆనందం, ఐక్యత, శాంతితో ఒకరినొకరు రంగులు పూసుకుంటూ పండగను వైభవంగా జరుపుకున్నారు.



## పల్లె ప్రగతికి రోడ్లే కీలకం..

### కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ

### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవతో పూర్తవుతున్న పనులు





కూటమి ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవతో గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధి పై దృష్టి పెట్టారు.

గుత్తి, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చింది. గత వైకాపా పాలనలో గ్రామీణ రోడ్ల గురించి పట్టించుకోకపోవ డంతో రోడ్లు దారుణంగా తయారయ్యాయి. కనీస మరమ్మతులు చేయకపో వడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వీటి అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. రోడ్లు గుంతలు మాయమై ఇబ్బందులు పడుతున్నా ప్రజలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి దృష్టి సారించారు. దీంతో శిధిలమైన రోడ్లు మరమ్మతులు, సిమెంట్ రోడ్లకు నిధులు కేటాయించడంతో నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవతో అభివృద్ధి పనులు :** గత పది సంవత్సరాలుగా రోడ్లు పూర్తిగా శిధిలమై కంకర తేలడంతో వాహనచోదకుల రాకపోకలు చాలా ప్రమాదకరంగా ఉండేది. గత ప్రభుత్వంలో గ్రామస్తులు అధికారులకు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది.

**రూ.96లక్షలు నిధులతో రోడ్లు పనులు :** గుత్తి పట్టణంలో గత కొన్ని రోజుల క్రితం జరిగిన ప్రజా వేదికలో దర్మపురం గ్రామానికి వేళ్ళే రోడ్లు శిధిలమైన విషయం గ్రామస్తులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయిన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే వేంటనే సంబంధిత అధికారులతో చర్చించి 44వ జాతీయ రహదారి నుండి దర్మపురం గ్రామం వరకు శిధిలమైన రోడ్డు నిర్మాణా నికి రూ.96లక్షలు నిధుల మంజూరు చేయించడమే కాకుండా రోడ్డు పనులు పూర్తికావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామ ల్లో ప్రధాన వీధుల్లో పక్క రోడ్లు వేస్తున్నారు. ఇప్పటికే మండలంలోని తొండ పాడు, కరిడికొండ బామపల్లి, కొత్తపేట, బసినేపల్లి తాండాతో ఆయా గ్రామా ల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. త్వరలో శిధిలమైన రోడ్లు పూర్తి స్థాయిలో పూర్తి చేస్తామని అధికారులు ప్రజాప్రతినిధులు తెలిపారు.

## చంద్రగిరిలో వైద్య శిబిరం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చంద్రగిరి గ్రామంలో సంచార వైద్యశాల ద్వారా ప్రజలకు చికిత్స అందించే నిమిత్తం వైద్య సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదంతో 30 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్కరు బిపి, షుగర్, రక్త శాతం పరీక్షలు చేయించుకుని ముందస్తుగా ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగు చికిత్స చేయించుకుని కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు తినడం, శారీరక శ్రమ చేయకపోవడం, పాన్, గుట్కా, బీడీ, సిగరెట్టు త్రాగడం వలన బిపి, షుగరు వల్ల పక్షవాతం, గుండెజబ్బులు, కిడ్నీ సమస్యలు, కాలేయం, సమస్యలు ఉత్పన్న మవుతాయని అందుకోసం ప్రతి రోజు కొద్దిపాటి శారీరక శ్రమ మరియు పాన్ గుట్కా బీడీ సిగరెట్ మత్తు పానీయాలు తాగకుండా జాగ్రత్త వహించాలని, మందులు ప్రతినిత్యం తగు పరీక్షలతో మందులు వాడుకోవాలని, గర్భవతులు బాలింతలు రక్తహీనత జబ్బు రాకుండా ఐరన్ మాత్రలు వాడాలని పౌష్టికాహారం తినాలని అంగన్వాడి సెంటర్లో లభించు గుడ్డు చిక్కిళ్ళు తినాలని, తెలియజేయడం జరిగింది. రోజురోజుకు ఎండ వేడిమి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడం వలన అతిసార వ్యాధులు రాకుండా, వడదెబ్బ తగలకుండా జాగ్రత్త వహించాలని, మజ్జిగ, నిమ్మరసం లాంటి ద్రవాలు ఎక్కువగా త్రాగాలని, తెల్లటి దుస్తులు, ధరించాలని, బహిరంగ మార్కెట్లో లభించు చెక్కర పానీయాలు త్రాగరాదని, ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎచ్ఎన్ చిలకమ్మ, ఎంఎల్ఎచ్ పి రాధమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, వెంకటరమణ, ఆశాలు, సావిత్రి, వన్నూరమ్మ పాల్గొన్నారు.

## ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లపై వేటు

*(మొదటి పేజీ తరువాయి)*

**గుట్టు చప్పుడు కాకుండా వ్యవహారం :** ప్రభుత్వం మెడికల్ కళాశాలలో జరుగుతున్న వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా జరిపిస్తున్న వ్యవహారంతో ఇందులో కీలకంగా కొందరు ఉన్నతాధికారులు వ్యవహరించారని వారి కనుసన్నలలో ఈ వ్యవహారం జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సామాన్యంగా ఇలాంటి వ్యవహారంలో ఉద్యోగులను సస్పెండ్ చేసిన ఉత్తర్వులను మీడియా ప్రతినిధులకు సమాచారం అందించాల్సి ఉండగా ఎలాంటి సమాచారం అందించకుండా ఉన్నతాధికారులు గుర్తుచప్పుడు కాకుండా నివేదికలు సమర్పించడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. సదరు సస్పెండ్ అయిన వారు గతంలో భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడి ఈ వ్యవహారం తలకిందులు అవ్వడంతో డబ్బులు తిరిగి అందించడంలో తీవ్ర ఇబ్బందికరమైన వ్యవహారాన్ని నడిపించారు. దీంతో ఈ వ్యవహారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు చేరింది. ఏకంగా ఒకరిపై ఒకరు కేసులు కూడా నమోదు చేసుకున్నారు. కనీసం విద్యార్హత లేని వారికి ఉద్యోగం అందించడమే కాకుండా రోస్టర్ పాయింట్లను పరిశీలించకుండా ఇష్టానుసారంగా ఉద్యోగాల కల్పన జరిపించడంపై ఈ వ్యవహారంలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని తీవ్రమైన విమర్శలు వెల్లువచ్చాయి. దీంతో ఈ వ్యవహారంలో అసలైన సూత్రధారులను పక్కనపెట్టి కేవలం ముగ్గురిని మాత్రమే సస్పెండ్ చేయడం పట్ల ఈ మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించే దిశగా మొత్తం వ్యవహారాన్ని నడిపారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## భక్తులకు అల్పాహారం ఏర్పాటు



యాడికి, మేజర్ న్యూస్ : లక్ష్మీ భూదేవి సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఎద్దుల బండలాగుడు పోటీలకు, గుర్రపు స్వారీ చూడడానికి వచ్చిన భక్తులకు రైతు సోదరులకు గంగవరం రత్నం శెట్టి కుమారులు అల్పాహారం ఏర్పాటు చేశారు. దాదాపుగా వెయ్యి మందికి పైగా ఈ కార్యక్రమంలో నిర్వహించినట్లు భక్తులు తెలిపారు. లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాలనే పురస్కరించుకొని ప్రతి సంవత్సరము అన్నదానమును ఏర్పాటు చేస్తున్నట్లు అందులో భాగంగానే బుధవారం కూడా అల్పాహారము ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, జీఎస్టీ రవితేజ, పవన్, రాజా, రూపేష్, రాజు, వెంకట్, డాక్టర్ నవీన, రాజేశ్వరి, కీర్తి, రాకేష్ తదితరులు నిర్వహించారు.

## బాల్య వివాహాలను నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యత



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రేణుమా కులపల్లి ఆర్డిటి పాఠశాలలో బుధవారం బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాకే భాస్కర్, సచివాలయ సంరక్షణ కార్యదర్శి అపర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా తమవంతు బాధ్యతగా సహకరించాలన్నారు. బాల్యవివాహ రహిత అనంతపురం జిల్లాగా చేయడమే ఐసిడిఎస్ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా 18 ఏళ్ల లోపు వయసున్న బాలికలకు వివాహాలు జరుగు తున్నట్లు తెలిస్తే వెంటనే 181, 100, 112కు సమాచారం అందజేయాల న్నారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. బాల్య వివాహాల కట్టడికి తమ వంతు కృషి చేస్తామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు నాగలక్ష్మి, చాముండేశ్వరి, ఆయాలు, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్, ఖోఖో క్రీడల్లో విశేష ప్రతిభ

### క్రీడాకారులను అభినందించిన ఉపాధ్యాయ బృందం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : విద్యార్థులు ఫుట్ బాల్, ఖో ఖో క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాలకు గొప్ప కీర్తిని తెచ్చి పెట్టారని పాఠశాల హెచ్ఎం ఖాదర్ బాష, వ్యాయామ ఉపాధ్యాయులు మారుతి ప్రసాద్, పుల్ల రాఘవేంద్ర ప్రశంసించారు. బుధవారం ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాలలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఖాదర్ బాషా మాట్లాడుతూ ఆర్డిఏ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుట్ బాల్ లీగ్ పోటీలలో పాఠశాల బాలికల జట్టు అద్భుత ప్రదర్శనతో సెంట్రల్ రౌండ్స్ ( ఫైనల్ రౌండ్ ) కు అర్హత సాధించినట్లు గుర్తు చేశారు. గత నెల 23వ తేదీన బత్తలపల్లి లో జరిగిన ఫైనల్ రౌండ్ లీగ్ పోటీలలో విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకున్నట్లు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా ఖోఖో అసోసియేషన్, హనుమాన్ ఖోఖో క్లబ్, యునైటెడ్ స్పోర్ట్స్ సెంటర్ ఉరవకొండ ఆధ్వర్యంలో గత నెల 26వ తేదీన



సెంట్రల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఖో ఖో లీగ్ పోటీలలో బాలురు, బాలికలు జట్లు రెండూ ప్రథమ స్థానం సాధించి ఘనవిజయం సొంతం చేసుకున్నట్లు ప్రశంసించారు. ఫుట్ బాల్, ఖో ఖో ఉత్తమ క్రీడా ప్రతిభ కనబరిచినందుకు క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. క్రీడాకారులు మెరుగైన ప్రతిభ కనబరచడంలో వ్యాయామ ఉపాధ్యాయులు మారుతి ప్రసాద్, పుల్ల రాఘవేంద్ర కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఉత్తమ క్రీడాకారులను ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందిస్తూ వారికి మెడల్స్, ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది, ఎస్.ఎం.సి కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

▸▸ మొదటి పేజీ తరువాయి

చాటిచెప్పేల చర్యలు తీసుకోవడం. 5.జిల్లాలోని చారిత్రక కట్టడాలు, దేవాలయాల పరిరక్షణ, జిల్లాలోని సాంస్కృతిక చరిత్ర కట్టడాలు పర్యాటక అభివృద్ధి కృషి చేయలని జిల్లా కలెక్టర్ అదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి,పిడి డిఆర్ డిఎ, టౌన్ ప్లానింగ్ అధికారి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్, పురావస్తు శాఖ అధికారులు మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మెరుగైన పారిశుధ్య సేవలను అందించాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

కమిషనర్ ఆదేశించారు. అనంతరం అన్నా క్యాంటీన్ బళ్ళారి రోడ్డు ను సందర్శించి అల్పాహారం నాణ్యతను పరిసరాలు పరిశుభ్రత సమయ పాలనలు గురించి ప్రజలతో నేరుగా మాట్లాడారు రోజు డోర్ టు డోర్ టు చెత్త సేకరణ, 24 గంటల్లోపు చెత్తకుప్పలను తొలగించడం కాలువ పూడిక పనులను తీసివేసే విధంగా పర్యవేక్షించుకోవాలన్నారు శానిటేషన్ ఇన్స్పెక్టర్లు శానిటేషన్ సెక్రటరీల కు కమిషనర్ ఆదేశించారు.

### పప్పుశనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాలువ భరత్

## రైతులు మోసపోకుండా..

# ప్రభుత్వమే పప్పుశనగ విత్తనం కొనుగోలు





కనేకల్, మేజర్ న్యూస్ : ఏపీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో బుధవారం కనేకల్లు మండల కేంద్రంలో పప్పుశనగ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ చేతుల మీదుగా ప్రారంభించారు. పప్పుశనగ క్వింటాలు కనీస మద్దతు ధర రూ.5875లుగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు కాల్వ భరత్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 7వేల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం అనుమతించిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని కనేకల్లు మండల మండలంలో 23,604 ఎకరాల విస్తీర్ణంలో రైతులు పప్పుసేనగ సాగు చేశారన్నారు. ఎకరానికి 8 క్వింటాళ్ల దిగుబడి రావచ్చని అధికారులు అంచనా వేశారన్నారు. ఇప్పటి వరకు 89మంది రైతులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. బహిరంగ మార్కెట్లో గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ను ఏర్పాటు చేసిందన్నారు. ఒక్కో రైతు నుండి గరిష్టంగా 40క్వింటాళ్లు చొప్పున కొనుగోలు చేస్తారని సూచించారు. ప్రైవేట్ వ్యాపారులు, దళారీలకు పంట ఉత్పత్తులు విక్రయించి మోసపోకుండా రైతులు జాగ్రత్త వహించాలన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని యువ నాయకుడు కాలువ భరత్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మాజీ చైర్మన్ ఎస్కె మల్లికార్జున, మండల కన్వీనర్ వన్న రెడ్డి, మాజీ కన్వీనర్ లాలెప్ప, సుదర్శన్ క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజు, మార్కెట్ యార్డ్ సభ్యులు చాంద్ భాష, సొసైటీ బ్యాంకు అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, వేలూరి మరియప్ప, అశోక్, కవిటి మాబు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ చదవాలి.. అందరూ ఎదగాలి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : నేటి ప్రపంచంలో ప్రతి ఒక్కరికి అక్షర జ్ఞానం అవసరమని అందరూ చదవాలి అందరూ ఎదగాలి ప్రోగ్రాం వయోజన విద్య ఉపసంచాలకు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని లక్ష్మం పల్లి గ్రామంలో కల అక్షరాంధ్ర కేంద్రం ఫ్లనాట్ ఫ్రీ ఫైనల్ పరీక్ష నిర్వహణ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆనంద్ గారి ఆదేశాల మేరకు ఉల్లాఫ్ అక్షరాంధ్ర కార్యక్రమంలో బోధన అభ్యాసన ప్రక్రియ గత మూడు నెలలుగా నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని మార్చి 15వ తేదీన ఎన్ఐఓఎస్ న్యూ ఢిల్లీ వారిచే ఫ్లనాట్ ఫైనల్ పరీక్ష నిర్వహిస్తామన్నారు జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క నిరక్షరాశ్రుని అక్షరాంధ్ర అక్షరాస్యత కేంద్రాలకు వచ్చి చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాల్లో డిఆర్డిఏ మరియు దమా . పట్టణ ప్రాంతాలలో మెప్మా వంటి సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. దీనిని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించి అక్షరాస్యత సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగిరెడ్డి. వయోజన విద్య పర్యవేక్షకులు పి. శ్రీధర్. లక్ష్మీనారాయణ. ఏపీఎం ఖలీల్. సీసీలు ప్రవీణ్ ప్రకాష్ రెడ్డి. మరియు వివోఏలు సచివాలయ సంక్షేమ సహాయకులు వాలంటరీ టీచర్లు. మరియు అభ్యాసకులు పాల్గొన్నారు.







# బ్రహ్మ గరుడ వాహనంపై ఖాద్రి నృసింహుడు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

**మహా మంగళ హారతిని దర్శించుకున్న భక్తులు :**

బ్రహ్మగరుడ వాహనంపై శ్రీవారు తూర్పు రాజ గోపురం కిందికి తీసుకొచ్చిన ఆచార్య రిత్వికులు అక్కడ శ్రీవారికి మహా మంగళహారతి ఇచ్చారు. స్వామి ఇలవేల్పులు అశేషంగా తరలివచ్చి మహామంగళ హారతిని దర్శించుకొని గోవిందా.. గోవిందా... గోవిందాఅంటూ స్వామివారిని స్మరించుకున్నారు. కళ్ళు మిరమిట్లు గొలిపే దీప కాంతుల మధ్య బ్రహ్మగరుడ వాహనంపై భక్తులకు శ్రీవారు కనువిందు చేశారు. స్వామి ఊరేగింపు ముందు కళాకారులు వాయిద్యాలు వాయిస్తూ ముందుకు సాగారు. మహిళలు, కోలాటం చెక్క భజనలు చేస్తూ భక్తులను ఆనందింప చేశారు.

**తలనీలాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్న భక్తులు :**

కదిరి పున్నమి సందర్భంగా స్వామి వారి కాపులు ఉపవాస దీక్షలతో ఉంటూ.. కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి ఆపై స్వామివారిని దర్శించుకొని మొక్కలు తీర్చుకోవడం జరిగింది. అశేషంగా తరలివచ్చిన స్వామివారి ఇ వేల్పులతో కళ్యాణ కట్ట క్రిక్కిరిసింది. అలాగే శ్రీవారిని దర్శించుకునేందుకు కర్ణాటక నుంచి వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయమంతా భక్తులతో కిటకిటలాడింది.. పలువురు భక్తులు స్వామివారి తిరుణామాలు పెట్టుకొని స్వామి వారిని స్మరించారు.

**అలరించిన చిన్నారుల నాట్య ప్రదర్శన :**

లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రతిరోజు రాత్రి భక్తుల కాలక్షేపం కోసం బుర్రకథలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి చిన్నారులు నిర్వహించిన నాట్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వి శ్రీనివాసరెడ్డి, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి, సిఐ నిరంజన్ రెడ్డి, కదిరి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.



## ఆర్థిక మంత్రి కేశవ్‌ను కలిసిన ఉరవకొండ పిఎసిఎస్ చైర్మన్ ప్యారం కేశవానంద

### తెదేపా బలోపేతానికి మరింత కృషి చేస్తా



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా ఎంపిక చేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు రుణపడి ఉంటానని ప్యారం కేశవానంద తెలిపారు. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పయ్యావుల కేశవ్ ను పిఎసిఎస్ చైర్మన్ ప్యారం కేశవానంద బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ప్యారం కేశవానంద ఆర్థిక మంత్రి పయ్యావులను శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఎంతో నమ్మకం ఉంచి చైర్మన్ బాధ్యత అప్పగించినందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. మండలంలో తెదేపా బలోపేతానికి మరింత కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఎంపికకు తమ వంతు సహకారం అందించిన తెదేపా నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ప్యారం కేశవానంద మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.



## 44 మందికి ఉపకార వేతనాలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల లో బుధవారం వివిధ రకాల స్కాలర్ షిప్స్ లను పూర్వవిద్యార్థుల, ఇతర దాతల సహాయ సహకారాలతో మొత్తం 44 మందికి ఉపకారవేతనాలు, మెరిట్ సర్టిఫికెట్స్ 2024-25 అకడమిక్ ఇయర్ కి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి అందజే శారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య బి. దిలీప్ కుమార్, ఆచార్య కె. మాధవి, సి ఎస్ ఈ విభాగ అధిపతి ఆచార్య రాజశేఖర్, అనేక అనంతపురం ఉపాధ్యక్షుడు విశ్రాంత ఆచార్యులు వి. శంకర్, ఉపకార వేతనములు పొందే విద్యార్థిని విద్యార్థులు, కళాశాల పరీక్షల విభాగపు సిబ్బంది పాల్గొన్నారు. వివరాలు కళాశాల వెబ్సైట్ లో పొందుపరిచామని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## క్రియాశీలక సభ్యత్వం.. భద్రమైన భవితవ్యం

### ఉరవకొండలో ఉద్యమంలా జనసేన "ఉద్యమి" క్రియాశీలక సభ్యత్వ నమోదు మహోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జన సేనాని కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉరవకొండలోని వాల్మీకి కళ్యాణ మండపంలో జనసేన "ఉద్యమి" (క్రియాశీలక సభ్యత్వ నమోదు) కార్యక్రమం ఉరవకొండ నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సమావేశం అనంతరం టవర్ క్లాక్ నందు ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడలి ప్రదేశంలో సభ్యత్వ నమోదు ప్రజలు స్వచ్ఛందంగా చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ ఉద్యమి కార్యక్రమం సమన్వయకర్త, జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ హరి ప్రసాద్, నియోజకవర్గం ఇంచార్జ గౌతమ్ కుమార్ మరియు జిల్లా నాయకులు కాయగూరల లక్ష్మీపతి, కాసెట్టి సంజీవ రాయుడు, గ్రంధి దివాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కొణిదల పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ఆయన పోరాట స్ఫూర్తిని వివరించారు. ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళుతూ లక్ష్యాన్ని చేదిస్తూ ఉద్యమి కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గం అగ్రగామిగా నిలవాలని నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కూడేరు మండల అధ్యక్షుడు నగేష్, బెలుగుప్ప మండల అధ్యక్షులు సుధీర్, విడపనకల్ మండల అధ్యక్షులు గోపాల్, మరియు నాయకులు, జన సైనికులు వీర మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బడి పిల్లలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

### మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : బడి పిల్లలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప తెలిపారు. బుధవారం మండలంలోని కొనకొండ్ల మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని పరిశీలించారు. నిర్దేశిత మెనూ అమలు చేయాలని, బడి పిల్లలకు రుచికరమైన, నాణ్యమైన భోజనం వడ్డించాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ పథకం కింద నిర్మిస్తున్న సౌచాలయాన్ని పరిశీలించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి అక్కడ పదవ తరగతి విద్యార్థుల ముందస్తు ప్రణాళికను పరిశీలించారు. ఉత్తమ ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రధాన పరీక్షలకు సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### విశాఖ రైల్వేజోన్ నిర్వహణపై

## కేంద్ర మంత్రుల కీలక భేటీ..

**కంట్రోల్ వ్యవస్థ పనితీరును రామ్మోహన్ నాయుడుకు వివరించిన అశ్వినీ వైష్ణవ్..**



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** భారతీయ రైల్వేలో త్వరలో పట్టాలు ఎక్కనున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ పనితీరును కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు విపులంగా వివరించారు. న్యూఢిల్లీలోని రైల్ భవన్‌లో రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్,రామ్మోహన్ నాయుడు మధ్య కీలక సమావేశం జరిగినట్లు రైల్వేబోర్డు వర్గాలు వెల్లడించాయి. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభంపై వీరుభయులు చర్చించినట్లు సమాచారం.
ముఖ్యంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ పనితీరును, రైళ్ల నిర్వాహణకు సంబంధించి విశాఖపట్నంలోని దక్షిణ కోస్తా రైల్వే జోన్ సెంట్రల్ కంట్రోల్ వ్యవస్థతో గుంతకల్లు, గుంటూరు,విజయవాడ, విశాఖపట్నం రైల్వే డివిజన్ల పనితీరును అశ్వినీ వైష్ణవ్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రామ్మోహన్ నాయుడుకు వివరించారని రైల్వే బోర్డు వర్గాలు తెలిపాయి.
అలాగే రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాలో రైల్వే మౌలిక సదుపాయాల బలోపేతంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని శ్రీకాకుళం నుండి సికింద్రాబాద్, తిరుపతిలకు నేరుగా డైరెక్ట్ రైలు సర్వీసులను ప్రవేశపెట్టాలని,మందస రోడ్, పాతపట్నం, హరిశ్చంద్రాపురం స్టేషన్లలో ముఖ్యమైన రైలు సర్వీసులను నిలపాలని, కామేశ్వరీపేట హాల్ట్ స్టేషన్ అభివృద్ధి, జాతీయ రహదారి ఎన్‌హెచ్-16 పక్కనే ఉన్న హరిశ్చంద్రాపురం రైల్వే స్టేషన్‌ను లాజిస్టిక్స్ హబ్‌గా అప్‌గ్రేడ్ చేయడంతోపాటు కొత్తగా నిర్మించనున్న ఆర్ ఓ బి లు/ ఆర్ యు బి లు, స్టేషన్ లలో ప్రయాణికుల మౌలిక సౌకర్యాలకు సంబంధించిన ప్రతిపాదనల ను రామ్మోహన్ నాయుడు అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు.
ధోలేరా అంతర్జాతీయ విమానాశ్రయం పురోగతిని, రైల్వే మౌలిక వసతులను సమన్వయం చేస్తూ, భవిష్యత్ విస్తరణకు అనుకూలంగా ఎయిర్-రైల్ కనెక్టివిటీపై కూడా ఇద్దరు మంత్రులు చర్చించినట్లు తెలుస్తోంది. కీలకమైన ఈసమావేశంలో రైల్వే,పౌరవిమానయాన మంత్రిత్వ శాఖలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నట్లు సమాచారం.

## పేదల కోసం తలారి రంగయ్య తపన స్ఫూర్తిదాయకం : వైయస్ జగన్

**రచ్చబండలో 114చెరువులు తీర్మానించాం**

- లక్ష పోస్ట్ కార్డుల ఉద్యమంపై జగన్ దృష్టికి మాజీ ఎంపీ
- రాష్ట్రంలో కమిటీల డిజిటలైజేషన్ లో మూడో స్థానంలో కళ్యాణ్ దుర్గం
- మాజీ ఎంపీ తలారి రంగయ్య ను అభినందించిన మాజీ సీఎం
- జగన్ ఆశీస్సులతో ప్రజల పక్షాన పోరాడుతాం - మాజీ ఎంపీ



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజల కోసం, అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల కోసం మాజీ ఎంపీ తలారి రంగయ్య తపన స్ఫూర్తిదాయకమని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొనియాడినట్లు మాజీ ఎంపీ తలారి రంగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డిని, మాజీ ఎంపీ తలారి రంగయ్య కలిసి ప్రజా సమస్యలు జగన్ కు వివరించినట్లు మాజీ ఎంపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ అనంతపురం జిల్లా ప్రజల గుండెచప్పుడు అయినా ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని లక్ష పోస్ట్ కార్డుల ఉద్యమం చేస్తున్నట్లు జగన్ కు వివరించినట్లు మాజీ ఎంపీ పేర్కొన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో డిజిటల్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు 114లో చెరువులు రచ్చబండలో తీర్మానం చేసినట్లు మాజీ సీఎం వివరించామన్నారు. రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ప్రజల పక్షాన నిలబడతామని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ఆగడాలను అడ్డుకుంటామని, జిల్లాలో ఆర్డిటి సంస్థ ద్వారా ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు సామాజిక సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థను తరలిస్తున్నందుకు కూటమి కేంద్ర ప్రభుత్వాలకు కుట్రలను తిప్పికొట్టేందుకు లక్ష కార్డులతో ఉద్యమాలు చేపడతామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది మాజీ ఎంపీ పేర్కొన్నారు. గ్రామ కమిటీల డిజిటల్ రేజేషన్లో కళ్యాణ్‌దుర్గం మూడవ స్థానంలో నిలుపెట్టిన కార్యకర్తలకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపినట్లు తలారి రంగయ్య పేర్కొన్నారు. శభాష్ రంగయ్య అన్న అంటూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అభినందించడంతో ప్రజా సమస్యలపై పోరాటం మరింత చేపడతామని, జగన్మోహన్ రెడ్డి ఆదేశాలను తూచా తప్పుగా పాటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. అనంతరం రంగయ్యను మాజీ సీఎం అభినందించినారని ఆయన తెలిపారు.

## నిజవల్లిలో మేలుజాతి లేగదూడల ప్రదర్శన





### పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని నిజవల్లి గ్రామంలో బుధువారం పశు వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మేలుజాతి, లేగదూడల ప్రదర్శన కార్యక్రమాని నిర్వహించినట్లు పశువైద్య అధికారి ప్రసాద్ తెలిపారు.గ్రామ సర్పంచ్ ప్రభాకర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఈవో డిఎల్డిఏ డాక్టర్ వెంకటేష్, అసిస్టెంట్ డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, కళ్యాణదుర్గం పశువైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్, కిరణ్ కుమార్ లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా లేగాదూడల యాజమాన్య పద్ధతులు,పాడిపశువుల యాజమాన్య పద్ధతులపై రెత్తులను అవగాహన కల్పిచారు. పలువురు అధికారులు మాట్లాడుతూ లింగనిర్ధారిత వీర్యం వినియోగించి 99% పెయ్యదూడలు జన్మించుట గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం దూడలకు నట్టలనివారణ మందును,ఖనిజ,లవణాల ఇటుకలను మరియు మినరల్ టానిక్ ను దూడలు కలిగిన పాడిరైతులకు అందించారు. ఈకార్యక్రమం లో పాల్గొన్న రైతులకు బహుమతులు అందజేశారు. మేలుజాతి లక్షణాలు కనపరిచిన దూడలకు మొదటి,ద్వితీయ,తృతీయ బహుమతులను అందిచారు. ఈకార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ మల్లికార్జున,వెటర్నరీ అసిస్టెంట్ హులిరాజు ఏహెచ్ఎలు మరియు గోపాల మిత్రులు అనేకమంది రెత్తులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి.. జర్నలిస్టులు ప్రాణాలను కాపాడుకోండి

జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ అభినందనీయం
రవికాంత్ రమణ సేవలు అభినందనీయం
జర్నలిస్టులకు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్
జర్నలిస్టులకు అన్ని విధాల అండగా ఉంటా
మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ
ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చా రామలింగా రెడ్డి

**అనంతపురం మేజర్ న్యూస్ :** వర్కింగ్ జర్నలిస్టులందరూ ప్రాణం విలువ తెలుసుకొని విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ తప్పక ధరించాలని ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ సూచించారు. మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ కొప్పల వెంకట రమణ సహకారంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు ఉచితంగా హెల్మెట్ల ను పంపిణీ చేశారు. అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచో ఫెర్రర్ మాట్లాడుతూ.. ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరిస్తే అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల నుంచి ప్రాణాలను



కాపాడుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని వారే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



జిల్లాలో రవికాంత్ రమణా సేవలు ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున చేస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు మచ్చ రామలింగారెడ్డి నిత్యం జర్నలిస్టుల కోసం ఎల్లప్పుడూ పని చేస్తుంటారని తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేసి జర్నలిస్టు కుటుంబాల్లో వెలుగు నింపాలని మంచో ఫెర్రర్ సూచించారు. మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ కొప్పల వెంకట రమణ మాట్లాడుతూ.. తన ట్రస్టు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలను దక్కించుకుని కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి రాజగోపాల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటేష్, షాకీర్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మొదట ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతం నుంచి రోడ్డు ప్రమాదాలకు సంబంధిన వార్తలు డెస్క్ కు వస్తుంటాయని అందులో ఎక్కువ మంది హెల్మెట్ ధరించని వారే మృతి చెందుతున్నారని గుర్తు చేశారు. విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చా రామలింగ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉచితంగా హెల్మెట్ల పంపిణీకి సహకారం అందించిన మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ వెంకటరమణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క జర్నలిస్టు హెల్మెట్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించడంతో పాటు అవసరం అయిన వారికి శస్త్ర చికిత్సలు చేయించాలని కోరగా అందుకు వెంకట రమణ సమ్మతించారు. ఇల్లు లేని ప్రతి జర్నలిస్టు కూడా ఇల్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామని మచ్చా రామలింగా రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రింటు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు చిన్న పత్రికలు సీనియర్ జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు శేష వాహనంపై దర్శనమివ్వనున్న శ్రీవారు



**కదిరి, మేజర్ న్యూస్:** ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో నేడు (గురువారం రాత్రి) శేష వాహనంపై తిరుమాడ వీధుల్లో స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం తిరు వీధుల్లో మంట పోత్సవం నిర్వహిస్తారు. రాత్రి వివిధ రకాల ప్రత్యేకంగా తెప్పించిన పుష్పాలతో స్వామి వారిని అలంకరణ చేసి శేష వాహనంపై తిరువీధులలో ఊరేగింపు నిర్వహించడం జరుగుతుంది. శేష వాహనంపై ఉన్న స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

## శ్రీ పార్వతీదేవి నాగదేవతల విగ్రహ ప్రతిష్ట

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సన్నిధాన ఆవరణలో శివాలయం వద్ద రేపు (శుక్రవారం) ఉదయం 8 గంటల నుంచి 10: 30 గంటల లోపు శ్రీ పార్వతీ దేవి అమ్మవారు, శ్రీ నాగదేవతల విగ్రహ ప్రతిష్ట శుభ కార్యం నిర్వహించనున్నట్లు బుధవారం ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. ఎం. కొత్తపల్లి గ్రామానికి చెందిన దాతలు మంజుల,గిరి దంపతులు, శివాలయం నిర్మాణ దాత రఫీ,రమణప్పలు కుటుంబ సభ్యులతో కలిసి పార్వతి దేవి అమ్మవారు,శ్రీ నాగదేవతల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విగ్రహ ప్రతిష్ట శుభకార్యం నిర్వహిస్తారని తెలిపారు. మండలంలోని గ్రామాల భక్తులు, ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం ఏర్పాట్లు చేశారని ఆయన తెలిపారు.

## జెఎన్టియుఏలో విద్యార్థులకు కల్చరల్ యాక్టివిటీస్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జెఎన్టియుఏ అనంతపురం విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో మార్చి 5, 6, 07వ తేదిలలో జరిగే స్పోర్ట్స్ డే, కల్చరల్ డే, కాలేజ్ డే పోస్టర్స్ ను బుధవారం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శనరావు కార్యాలయంలో ఉపకులపతి చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య బి.దిలీప్ కుమార్ ఆద్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి మాట్లాడుతూ..5న స్పోర్ట్స్ డేను, 6న కల్చరల్ డేను, 7న కాలేజ్ డేను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య పి.ఆర్.భానుమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య బి.దిలీప్ కుమార్, ఆచార్య కె.మాధవి, ఆచార్య మంజులు, ఆచార్య బి. అజిత, డాక్టర్ జి. మమత, ఫిజికల్ డైరెక్టర్ జోజిరెడ్డి పాల్గొన్నారు.



## భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని విరమించుకోవాలి

### ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బిహెచ్ రాయుడు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దేశ రైతాంగానికి హానికరమైన భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే విరమించుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బిహెచ్ రాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి డిమాండ్ చేశారు. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందంపై రాష్ట్రపతి సంతకం చేయవద్దని రైతు సంఘం ఉరవకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒప్పందంపై రాష్ట్రపతి సంతకం చేయరాదని ఈ నెల 9వ తేదీ వరకు గ్రామ గ్రామాన సంతకాల సేకరణ, గ్రామ పోస్ట్ ఆఫీసుల వద్ద ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాణిజ్య మంత్రి పీయుష్ గోయల్ ను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. వరి, గోధుమ రైతులకు ఇచ్చే బోనస్ నిలిపివేయాలని ఆర్థిక శాఖ కేరళ ప్రభుత్వానికి పంపిన లేఖను ఉపసంహరించుకోవాలని కోరారు. రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర, గ్యారెంటీ చట్టం చేయాలని, రైతాంగ వ్యతిరేక విద్యుత్ బిల్లు, విత్తన బిల్లు, విబి జీ రాంజీ ఉపాధి చట్టం రద్దు చేయాలని, రైతులకు రుణమాఫీ చేయాలని, 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు పెద్దన్న, సుంకన్న, నాగరాజు, భీమన్న, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి బ్రహ్మరథానికి గొడుగులు, ధ్వజాలు, శంఖుచక్రాలు సమర్పించిన యువ పారిశ్రామికవేత్త శ్రీకాంత్ రెడ్డి

**కదిరి, మేజర్ న్యూస్:** ప్రహ్లాద సమేతంగా స్వయంభుగా పట్టణంలో వెలిసిన శ్రీమత్ ఖాద్రీలక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఈనెల 10న స్వామి వారి బ్రహ్మరథోత్సవం (తేరు)కు నూతన గొడుగులు(చిన్నవి-2, పెద్దవి-2), ధ్వజలు,శంకు చక్రాలు, చిత్రవర్ణ లిఖిత తేరు నూతన వస్త్రములు, పూజసామాగ్రిని బుధవారం తనకల్లు మండలం పెద్ద కడపలవారిపల్లి చెందిన శివగంగిరెడ్డి కుమారుడు యువ పారిశ్రామికవేత్త కడపల శ్రీకాంత్ రెడ్డి ఆలయ ఈవో వి. శ్రీనివాసరెడ్డి, ఆలయ అర్చకులకు సమర్పించారు. తొలుత యువ పారిశ్రామికవేత్త కడప శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బ్రహ్మరథోత్సవానికి గొడుగులు, ధ్వజలు శంకు చక్రాలు, చిత్రవర్ణ లిఖిత తేరు నూతన వస్త్రములు సమర్పించారు. ఈసందర్భంగా యువ పారిశ్రామిక వేత్త కడపల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలకుసహకరిస్తూ నా కుటుంబ సభ్యు లకు శ్రీ ఖాద్రి లక్ష్మీన రసింహస్వామి ఆశీస్సులు అందిస్తున్న ఆలయ అర్చకులకు ఈవోలకు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రైతులకు అవగాహన

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలంలో చీకి రేవులపల్లి, గుండువారిపల్లి, అమడగూరు రైతు సేవా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి వారి ఆధ్వర్యంలో బుధవారం పంటల సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కంది పంటలో అంతర పంటగా తక్కువ పంట రోజులు గల మినుము, పెసర, వేరుశనగ తదితర పంటలు సాగు చేయడం వలన అధికాదాయం పొందవచ్చని, అలాగే కంది పంటలో సస్యరక్షణ చర్యల్లో భాగంగా కాయతొలుచు పురుగు, ఆకు చుట్టు పురుగు, మారుకా మచ్చల పురుగు, ఎండుతెగులును ఏ విధంగా నివారించవచ్చునని సస్యరక్షణ చర్యలు తెలియ జేశారు. మండలం లో ఇప్పటివరకు 797 మంది రైతులు ఇప్పటి వరకు 11 అంకెల రైతు ఐడి నమోదు చేసుకోలేదని, ఈ రైతులు వెంటనే మీ సమీప కేంద్రంలో గల రైతు సేవా కేంద్ర సిబ్బంది నీ సంప్రదించి రైతు ఐడి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ఐడి తయారు చేయించుకుని రైతులకు వేయబోయే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి తదుపరి విడుదల సాయం నిలిచిపోతుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





## నైపుణ్యాలు పెంపొందించుకోవటం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది..

పుట్టపర్తి. మేజర్ న్యూస్:- మహిళలు ఆత్మ రక్షణలో నైపుణ్యాలు అభ్యసించడం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చునని పుట్టపర్తి అర్బన్ ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం పుట్టపర్తి సమీపంలోని ఇంజనీరింగ్ కళాశాలలో కరాటే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీసులు కట్టుబడి ఉన్నారన్నారు. మహిళల సాధికారత, భద్రతా లక్ష్యంగా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతుందని, విద్యతో పాటు స్వీయ రక్షణ ప్రతి యువతీకి అవసరమన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డి.యల్ రోడ్డును 40 అడుగుల విస్తరణకు శ్రీకారం..



హిందూపురం మేజర్ న్యూస్ :- హిందూపురం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు రోడ్ల విస్తరణకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా డి ఎల్ రోడ్ 40 అడుగులతో విస్తరణ చేయుటకు బుధవారం మునిసిపల్ అధికారులు మధ్య రోడ్డు నుండి ఇరువైపులా కలిపి 40 అడుగుల రోడ్డు విస్తరణకు మార్కింగ్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ హిందూపురం అభివృద్ధి భాగంలో డి. ఎల్. రోడ్డు 40 అడుగుల విస్తరణ చేయబోతున్నామని, రోడ్డు కి మధ్య భాగం నిర్ణయించి ఒక వైపు 20 అడుగులు, మరో వైపు 20 అడుగులతో నిర్మాణం జరిగేటట్టు మార్కింగ్ వేస్తున్నామని, ఆస్తి యజమానులకు ఎలాంటి సందేహాలు లేకుండా క్షుణ్ణంగా వివరించామని, లైటింగ్, డ్రైనేజ్ తో కలిపి ఇందుకు సంబంధించిన నిధులు మంజూరు అయినవని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, నాగేంద్ర బాబు, టీడీపీ నాయకులు బాచి, నెట్టప్ప, బీజేపీ నాయకులు ఆదర్శ్ కుమార్, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, టి.పి.ఓ. అబ్దుల్ సత్తార్, సర్వేయర్ సురేష్, సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ లు ,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ






హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం పట్టణం లో మేళాపురం, ముద్దిరెడ్డి పల్లి, సింగిరెడ్డి పల్లి రోడ్డు విస్తరణపై ప్రజా అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ ,మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణం లో రోడ్డు విస్తరణలు చేస్తున్నాము, మీరు కూడా అభివృద్ధి కి సహకరించాలని, భావితరాలకు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. హిందూపురం అభివృద్ధి లో భాగంగా మేళాపురం నుండి ముద్దిరెడ్డి పల్లి మీదుగా సింగిరెడ్డి పల్లి సిరా హై వే కి అనుసంధానం చేస్తూ రోడ్డును 80 అడుగులు విస్తరణ చేయాలని ప్రతిపాదించిగా, అందుకు ఆ ప్రాంత వాసులు వివిధ రకాల అభిప్రాయాలు తెలిపారు. దీని పై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి విషయం తెలియజేసి, చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భారతి, మహాలక్ష్మి, నాగమణి, టి.పి.ఓ. అబ్దుల్ సత్తార్ ప్రజలు పాల్గొన్నారు.

### ఆర్టీసీని ప్రైవేటు పరం చేయకుండా

## కాపాడుకోవాలి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: ఏపీఎస్ఆర్టీసీని ప్రైవేటుపరం చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులకు, సిబ్బందిపై ఉందని ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దామోదర రావు పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసయ్య అధ్యక్షత వహించగా రీజనల్ కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు పి ఎస్ ఖాన్ కార్యదర్శి ఎన్ ఆర్ శేఖర్, కమిటీ సభ్యులు అరుణమ్మ, బాబయ్య ,ఎన్సీ శేఖర్, రీజనల్ నాయకులు ఆర్ ఎస్ రెడ్డి ,డివి రమణప్ప, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శ్రీ శక్తి పథకం విజయవంతం కావడానికి ఆర్టీసీ సిబ్బంది కీలక పాత్ర పోషించిందని భవిష్యత్తులో ఈ పథకంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి 3 వేల కొత్త బస్సులను ప్రవేశపెట్టాలని వాటితో పాటు సిబ్బందిని నియమించాలని గతంలో ప్రభుత్వానికి నివేదికలు పంపినా నేటికీ వాటి గురించి స్పందించలేదని తెలిపారు. ఉన్న బస్సులతో సిబ్బందితోనే శ్రీ శక్తి పథకం అమలవుతుందని, పథకం అమలులోకి రాక మునుపు రోజు కు 35 లక్షల మంది ప్రయాణికులను చేరవేస్తూ ఉంటే ప్రస్తుతం 60 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారని కానీ ప్రభుత్వానికి ఎక్కడా చెడ్డ పేరు రాకుండా బస్సులు నడుపుతున్నామని, కొంతమంది తనిఖీ అధికారులు ఇచ్చిన తప్పుడు నివేదిక వలన కార్మికుల పైన ఉద్యోగుల పైన కఠిన చర్యలు తీసుకుంటున్నారని ఇలాంటి నిర్ణయాన్ని వలన కార్మికుల మనోభావాలు దెబ్బతింటున్నాయని వాటిని మానుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2030 నాటికి ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టి ప్రైవేటు సంస్థల ద్వారా నడపాలని చూస్తుందని వాటిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అదే బస్సులను ఆర్టీసీ సంస్థ ద్వారా నడిపి సిబ్బందిని మరికొంతమంది నియమించుకొని కార్పొరేషన్కు లాభాలు చేకూర్చాలని తెలిపారు. ఇప్పటివరకు కార్పొరేషన్ లో 8200, ఆర్టిసి బస్సులు ఉంటే 7200 అద్దె బస్సులు ఉన్నాయని దీనివలన దశలవారీగా ఆర్టీసీని ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అర్థమవుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు కార్మికులు సిబ్బంది చూస్తూ ఊరుకోకూడదని ఎలాంటి ఉద్యమాల కైనా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నరసయ్య మాట్లాడుతూ 28వ రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 15న ఒంగోలులో జరుగుతున్న నేపథ్యంలో పుట్టపర్తిలో సన్నాహ సభ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు .భవిష్యత్తులో ఆర్టీసీలోని అన్ని సంఘాలను కలుపుకొని ప్రైవేటు పరం కాకుండా పరిరక్షించుకోవడం కోసం మహాసభలో పలు తీర్మానాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆర్టీసీలో గత ఆరు సంవత్సరాల నుండి పదోన్నతులు ప్రక్రియ ఆగిపోయిందని కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్దిరోజుల నుండి వాటిని ప్రక్రియ మొదలైందని ఇప్పటివరకు 7500 మందికి పదోన్నతులు రావాల్సి ఉండగా 3250 మందికి మాత్రమే వచ్చాయని మిగిలిన వారికి వెంటనే ఇవ్వాలని, ఏడు జిల్లాల్లో ని 14 డివిజన్లో పదోన్నలతో ప్రక్రియ పూర్తి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు డిపోల అధ్యక్ష ,కార్యదర్శులు కమిటీ మెంబర్లు, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు

## ఆర్థికసాయం అందించిన ఎమ్మెల్యే

### స్థానిక నాయకుల ద్వారా ఒక్కొక్కరికి 50 వేల చొప్పున అందజేత



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని గూబనపల్లి వద్ద ఆర్టీసీ బస్సు కారును ఢీకొట్టడంతో ముదిగల్లు గ్రామానికి చెందిన చాకలి శివకుమార్, చంద్రకళ, హనుమంతరాయుడు లు మృతి చెందారు..విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు అందులో భాగంగానే నేడు స్థానిక నాయకుల చేత ఒక్కో కుటుంబానికి 50 వేల రూపాయల చొప్పున మొత్తం 1.50 లక్షల రూపాయల తన స్వంత నిధులను అందించారు. అంతే కాకుండా తెలుగుదేశం పార్టీ కూడా అండగా ఉంటుందని తెలిపారు..కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసులు రెడ్డి, మాజీ కౌన్సిలర్ ధనుంజయ, మాజీ డీలర్ల సంఘం అధ్యక్షుడు గౌని మంజునాథ్ రెడ్డి, ఊటంకి రామాంజనేయులు, బంట్రోతు మంజు, బంట్రోతు పెద్ద మంజు, డీలర్లు రాజశేఖర్, వెంకటేషులు, అంగడి రామలింగ, బెందుల రామాంజనేయులు, ప్రకాష్, గుర్రప్ప గారి రామంజి, చాకలి నాగభూషణ, చాకలి వన్నూరుస్వామి, చాకలి ఎర్రిస్వామి, వడ్డే తిమ్మరాజు, వడ్డే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### సీసీ కెమెరా ఏర్పాటుకు 5వేల రూపాయలను విరాళమిచ్చిన

## ఉపాధ్యాయుడు

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పూలపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎం టి ఎస్ ఉపాధ్యాయుడు కాంతరాజు అగలి మండల కేంద్రంలోని శంకరేశ్వర స్వామి దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి తన వంతుగా 5000 రూపాయలు బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. తాను జడే శంకరేశ్వర స్వామికి భక్తుడని, ఇటీవల గణపతి ఆలయంలో పురాతనమైన రాతి గణపతి విగ్రహాన్ని దొంగలు ఎత్తుకెళ్లడంతో ఎంతో మానసిక క్షోభ కు గురయ్యానని ఎత్తుకెళ్లిన దొంగలకు గాని వారి కుటుంబాల్లో గాని ఇప్పటికే ఏదో జరగరానిది జరిగి ఉండవచ్చునని ఆ శంకరే శ్వరుడు ఎవరిని వదిలిపెట్టడని కొద్ది రోజుల్లో వారే బయటపడతారని ఆయన అన్నారు. రామనపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కాంతరాజు 5000 రూపాయలు విరాళం అందజేయడంతో అర్చకులు శంకర స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు మేలు జరగాలని ఆకాంక్షించారు.

### మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం

## ఆధ్వర్యంలో ఒకరోజు సదస్సు



అనంతపురం విద్య మేజర్ న్యూస్: నగర శివారులోని పి.వి.కె.కె. ఇన్స్టిట్యూట్ టెక్నాలజీ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఒక రోజు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు బుధవారం జేఎన్టియుఏ అనంతపురం విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతిగా పనిచేస్తున్న డాక్టర్ కె. కళ్యాణి రాధా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆమె ఇంజినీరింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఎ గ్లోబలైజ్డ్ వరల్డ్ స్టాండర్డ్స్, కాంపిటెన్సిస్ అండ్ పాత్వే అనే అంశంపై మాట్లాడుతూ.. మెకానికల్ ఇంజినీరింగ్ రంగంలో వేగంగా జరుగుతున్న సాంకేతిక పరిణామాలు, పరిశోధనా ధోరణులు, పరిశ్రమల అవసరాలు, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఏవిధంగా ఎదుర్కోవాలనే దానిపై వివరించారు. ఈ సదస్సులో పి.వి.కె.కె. కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా పి.వి.కె.కె. కళాశాల యాజమాన్యం డాక్టర్ కె.కళ్యాణి రాధాని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

### మండల పరిషత్ కార్యాలయంలో

## ఉపాధి హామీ సమీక్ష సమావేశం



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలంలో ఉపాధి హామీ పనులపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎపిడి జ్యోతి, ఎంపిడిఓ కేశవరెడ్డి, ఎపిఓ జగదీష్ హాజరయ్యారు. సమావేశంలో అధికారులు ఉపాధి హామీ పనుల ప్రగతిని పరిశీలించారు. కూలీలకు సమయానికి ఉపాధి కల్పించడంపై, పనుల నాణ్యతపై, చెల్లింపులు వేగవంతం చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల పనులు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, కూలీలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న అంశాలను చర్చించారు. ఎంపిడిఓ కేశవరెడ్డి మాట్లాడుతూ, "ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు సమర్థవంతంగా అమలు కావాలి. కూలీలకు సమయానికి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు. ఎపిడి జ్యోతి, ఎపిఓ జగదీష్ కూడా సిబ్బందికి మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ సిబ్బంది తమ సమస్యలను, సూచనలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.

# డీఎంహెచ్ ఓ తనిఖీ

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పి హెచ్సిని బుధవారం డిఎంఎచ్ ఓ ఫైరోజా బేగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్సీలో రిజిస్టర్లు, డ్రగ్స్టోర్ తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణనుఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని ప్రసవాల సంఖ్య పెంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అలేఖ్య, కల్పనా పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు తగిలి రైతు మృతి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని నవాబుకోట గ్రామానికి చెందిన రైతు రమణ (39 ) అడవి పందుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు



తగిలి బుధవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై బి. మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. నవాబు కోట గ్రామానికి చెందిన రైతు వెంకటేష్ , తాను సాగుచేసిన వేరుశనగ పంట ను నిత్యం అడవి పందులు దాడి చేస్తున్నడంతో పొలం చుట్టూ విద్యుత్ తీగలను అమర్చారు. అతని పొలంపక్కనే మరో రైతు రమణ పొలంకూడా ఉంది. అతని పొలంలో కూడాకొంత మేర విద్యుత్ తీగలు వదిలేయడంతో అది గమనించని రమణ బుధవారం తెల్లవారు విద్యుత్ తీగలను తాకడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుని భార్య శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటేష్ పై కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# ఉరుసు వేళ శ్రీరంగరాజుపల్లిలో కత్తిపోటు ఘటన

## కుటుంబ విభేదాలే కారణం: ఎస్సై రంగడు యాదవ్

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం శ్రీరంగరాజుపల్లిలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఉరుసు సందర్భంగా మంగళవారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఉరుసు కార్యక్రమానికి హాజరయ్యేందుకు కర్ణాటక రాష్ట్రం మధుగిరి తాలూకా కోడిగేనహళ్లి గ్రామానికి చెందిన ముస్లిం కుటుంబ సభ్యులు బంధువుల ఇంటికి విచ్చేశారు. ఈ క్రమంలో కుటుంబ పరమైన విభేదాలు ముదిరి కత్తిపోటు ఘటనకు దారితీసింది. వివరాల ప్రకారం, మహమ్మద్ రియాజ్ సోనియాతో ప్రేమ వివాహం చేసుకోవడంపై అసంతృప్తితో ఉన్న ఆమె సోదరుడు మహమ్మద్ మరో యువకుడితో కలిసి మాట్లాడాలని పిలిచి వాగ్వాదానికి దిగాడు. వాగ్వాదం తీవ్రరూపం దాల్చడంతో సోనియా భర్తపై మెడ భాగంలో కత్తితో పొడిచినట్లు సమాచారం. దీంతో అతనికి తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే గ్రామానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనపై ఎస్సై రంగడు యాదవ్ మాట్లాడుతూ, కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ దాడి జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని వెల్లడించారు. ఉరుసు వంటి ఆధ్యాత్మిక వేడుకల సమయంలో ఇలాంటి సంఘటన జరగకుండా పోలీసులు శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు.

# నియోజకవర్గ టిడిపిలో ఎలాంటి గ్రూపు రాజకీయాలు లేవు.., ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**గ్రామ సమస్యలను నియోజకవర్గ రాజకీయ సమస్యలుగా వక్రీకరించకండి**



**శింగనమల,మేజర్ న్యూస్ :** గ్రామ సమస్యలను నియోజకవర్గ రాజకీయ సమస్యలుగా వక్రీకరించ వద్దని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హితవు పలికారు. వివరాలోకి వెళితే శింగనమల మండలం నాగులగుడ్డం తాండా గ్రామంలో ఇటీవల చోటుచేసుకుంటున్న కొన్ని సంఘటనలను కొంతమంది అనవసరంగా నియోజకవర్గ స్థాయి గ్రూప్ రాజకీయాలుగా చిత్రీకరించడం దురదృష్టకరమని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో జరిగేవి ఎట్టి పరిస్థితుల్లోనూ నియోజకవర్గ గ్రూప్ వివాదాలు కావని, చాలా సంవత్సరాలుగా కొనసాగుతున్న గ్రామ స్థాయి స్థానిక విభేదాలు మాత్రమేనని తెలియజేశారు. స్థానిక సమస్యల



కారణంగా గ్రామంలో అభివృద్ధి పనులు దాదాపు ఒక సంవత్సరం పాటు నిలిచిపోయాయి. ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే అభివృద్ధి పనులు ఇకపై ఆగకూడదని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తమ ఆదేశాల మేరకు ప్రస్తుతం పోలీసు శాఖ సంబంధిత ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ, గ్రామంలో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను మళ్లీ ప్రారంభించి నిరంతరంగా కొనసాగిస్తున్నారు. గ్రామ ప్రజల ప్రయోజనాలే మా ప్రధాన లక్ష్యం అన్నారు. కొన్ని వార్తా ఛానళ్లు సరైన సమాచారం లేకుండా, వాస్తవాలను ధృవీకరించకుండా ఈ అంశాన్ని నియోజకవర్గ స్థాయి గ్రూప్ సమస్యగా ప్రచారం చేయడం పూర్తిగా తప్పు అన్నారు. అసలు సమస్య ఆ గ్రామంలోనే ఉందని అక్కడ ఉన్నటువంటి స్థానిక మహిళలు తమ గ్రామ ప్రజల్లో ఐక్యత లేదని పెన్షన్ పంపిణీకి వెళ్లినప్పుడు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి లకు తాండా గ్రామ మహిళలు అభివృద్ధి కార్యక్రమాలు ఆగకుండా చూడాలని తమకు వినతి పత్రం అందించారని తెలిపారు. దానికి కొనసాగింపుగా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవడం జరిగిందని అంతే గాని గ్రామ స్థాయిలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యలకు రాజకీయ రంగు పులమడం అనవసరమని, ప్రజల్లో గందరగోళం సృష్టించే చర్యగా ఎమ్మెల్యే వాటిని ఖండిస్తున్నట్లు తెలియజేశారు. శింగనమల నియోజకవర్గంలో ఎలాంటి గ్రూప్ రాజకీయాలు లేవని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పణ

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** కదిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి పట్టణం లోని శ్రీ మరకత మహాలక్ష్మి అమ్మవారి ఆలయం నుంచి ఆలయ కమిటీ, అర్చకులు స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా




ఆలయ అధికారులు తూర్పు రాజగోపాల్ వద్ద ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. పై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడు హర్జి నాయక్ ఉరి వేసుకుని ఆత్మహత్య

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణం నేసే పేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు హ ర్జే నాయక్ (52) బుధవారం ఇంటిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు ఒడిగట్టాడు. రామగిరి మండలం కొండాపురం ప్రభుత్వ పాఠశాలలో ఎస్ జి టి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. మద్యానికి బానిసైన అర్జే నాయక్ భార్యతో తరచూ గొడవపడే వారిని తెలిసింది. భార్య తిట్టే సూటిపటి మాటలను భరించలేక ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు బంధువులు పేర్కొన్నారు. అర్జీ నాయక్ కు భార్య నాగలక్ష్మి బాయ్ తో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# మండల వ్యాప్తంగా త్రాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోండి

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న, ఎంపీడీవో రామారావు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఏ పంచాయతీలో కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. రాబోయే వేసవికాలంలో భూగర్భ జలాలు తగ్గి నడుస్తున్నటువంటి బోర్లు ఉన్నట్టుండి ఆగిపోతున్న విషయం అందరికీ తెలిసినదే. కావున మార్చి, ఏప్రిల్, మే ఈ మాసాలు పూర్తయ్యే వరకు పంచాయతీ కార్యదర్శులు ప్రాణాలికంగా జాగ్రత్తలు తీసుకుంటూ తాగునీటి సమస్యలు తలెత్తకుండా సమస్యను పరిష్కరించుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఈవో ఆర్ డి ప్రసాదు, సర్పంచ్ ఈరన్న, కార్యదర్శులు యోగానంద, ఈరన్న, గౌరమ్మ, నాగమణి, వీరకరియప్ప, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# వికటించిన ఆర్ఎంపి వైద్యుడి ఇంజక్షన్

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** నంబులపూలకుంట మండల కేంద్రంలో ఒక ప్రైవేటు వైద్యుడు వేసిన ఇంజక్షన్ తో ఎన్పి కుంట గ్రామానికి చెందిన శాంతమ్మ అనే మహిళకు కాలు తీసేసే పరిస్థితి దాపురించింది. ఈ సంఘటన మండలకేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి



వచ్చింది. మహిళకు ఇచ్చిన సూది మందుతో కాలు ఇన్ఫెక్షన్ అవడంతో మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు సూచించి నట్లు తెలిసింది. మహిళ అనారోగ్యంతో బాధపడుతూ మండలకేంద్రంలోని ఎస్ఏ ప్రథమ చికిత్స క్లినిక్ ఆర్ఎంపీ వైద్యుడి వద్దకు వెళ్ళింది. పరీక్షించిన ఆర్ఎంపి వైద్యుడు సూది మందు వేయడంతో ఆమెకు ఇన్ఫెక్షన్ అయింది. ఆమె కాలుపూర్తిగా వాపు వచ్చి నడవడానికి కూడా ఇబ్బంది పెడుతోంది. దీంతో ఆమె కుటుంబ సభ్యుల సహాయంతో మెరుగైన హాస్పటల్లో వైద్యుడి దగ్గర చూపించుకున్నారు. అక్కడ ఆమెను పరీక్షించిన వైద్యులు కాలుని తీసి వేయాలని ఆమెకు, కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వైద్యం చేసిన ఆర్ఎంపి వైద్యుడిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని శాంతమ్మ కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతోపాటు బాధితు రాలకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతు న్నారు. కాలు వాపు తీవ్రత ఎక్కువ కావడంతో ప్రస్తుతం బెంగళూరులో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్ఎంపి వైద్యుల నిర్లక్ష్యం.. కాసుల కక్కుర్తితో ఆర్ఎంపి వైద్యుడు నిర్లక్ష్యమే నందు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

# అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు.. మహిళా సాధికారతకు నూతన దశ

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :**–జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఆకతాయిల నుండి ఎలా రక్షణ పొందాలో కరాటే మాస్టర్ రాజగోపాల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో డి.ఎస్.పి రవిబాబు మాట్లాడుతూమహిళల సమాన హక్కులు, సాధికారత, సమాజంలో వారి పాత్రను గురించి గుర్తిస్తూ నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లాలో మహిళా దినోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ శాఖలు మహిళా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా ఈ వారోత్సవాలను నిర్వహిస్తూ మహిళల అభివృద్ధికి హక్కులపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. వారోత్సవాల భాగంగా మహిళల ఆరోగ్యం విద్య స్వయం ఉపాధి భద్రత తదితరా అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళలకు న్యాయ అవగాహన ఆరోగ్య పరీక్షలు ఉపాధి శిక్షణ శిబిరాలు సాంస్కృతిక కార్యక్రమాలు చర్చా వేదికలు నిర్వహించి మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ హరినాథ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళలు విద్య ఉపాధి వ్యాపార రంగంలో ముందంజలో ఉండాలని సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. మహిళలపై హింసను అరికట్టడం బాల్య వివాహాల నిర్మూలన లింగ సమానత్వం వంటి అంశాలపై చర్చలు జరిపి సమాజంలో సైనికులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు

## ధర్మవరంలో విద్యార్థినులకు ఘనంగా 'సెల్ఫ్ డిఫెన్స్' శిక్షణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలో విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్యపై ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మవరం 2-టౌన్ సీఐ రెడ్డెప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా భద్రతకు పెద్దపీట వేస్తూ పలు కీలక అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కార్యక్రమశీ ముఖ్యాంశాలలో ప్రాక్టికల్ ట్రైనింగ్ ప్రముఖ కరాటే మాస్టర్ ఇనాయతుల్లా పర్యవేక్షణలో సుమారు రెండు గంటల పాటు బాలికలకు, విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ) పద్ధతులపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కీలక మెళకువలో ఆపద సమయంలో నిందితుల నుండి ఎలా తప్పించుకోవాలి, శారీరక బలం కంటే తెలివితేటలతో ఎలా ఎదురుదాడి చేయాలి అనే అంశాలపై ప్రాక్టికల్ డెమో నిర్వహించారు అని తెలిపారు. పోలీస్ అధికారుల సందేశంలో ప్రస్తుత సమాజంలో మహిళల భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, ప్రతి మహిళ ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంఎం 2-టౌన్ ఎస్ఐ వీరేష్, డీఎంఎం రూరల్ ఎస్ఐ రాజశేఖర్, పద్మావతి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు కళాజ్యోతి గర్ల్స్ హై స్కూల్, పద్మావతి డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి డీఎంఎం సబ్ డివిజన్ శక్తి టీమ్-1 సభ్యులు ఎం రవీంద్ర నాయక్ మరియు గౌరీ సుంకమ్మ తమ సమన్వయంతో అత్యంత విజయవంతంగా నిర్వహించారు.

# పురపాలక సంఘ బకాయిలను ప్రజలు సహకరించి చెల్లించండి

– పురపాలక సంఘ కమిషనర్ వెంకటరమణయ్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 40వార్డులలో గల ప్రజలు పురపాలక సంఘ బకాయిలను చెల్లించి సహకరిస్తే పట్టణం అభివృద్ధి చెందుతుందని పురపాలక సంఘ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణములో పలుచోట్ల బకాయిలు గల వాటిపై ప్రత్యేక శ్రద్ధ కనపరిచి, దీంతోపాటు వారు తిరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పలు థియేటర్లు, పలు డిగ్రీ, జూనియర్ కళాశాలలు, దీర్ఘకాలిక బకాయిలు ఉన్న ఇళ్ల వద్దకు స్వయంగా వెళ్లడం జరిగిందని తెలిపారు. మార్చి 4వ తేదీ నాటికి ఇంటి పన్ను ఎనిమిది కోట్ల 50 లక్షల రూపాయలు ఉండగా, కుళాయి పన్నులు ఏడు కోట్ల 50 లక్షలు బకాయిలు కలవని తెలిపారు. ఈ సందర్భంగా జనవరి నెల నుంచి మార్చి 4వ తేదీ వరకు ఇంటి పన్నులు ఒక కోటి 50 లక్షల రూపాయలు వసూలు కావడం జరిగిందని, అదేవిధంగా కొళాయి పన్నులు 69 లక్షల 80 వేల రూపాయలు వసూలు కావడం జరిగిందని తెలిపారు. మిగిలిన బకాయిలను మార్చి మాసములోపు చెల్లించే విధంగా ప్రజలు కూడా సహకరించాలని తెలిపారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలో మొత్తము 9బృందాలు రెవెన్యూ వసూలు కొరకు తిరుగుతున్నారని తెలిపారు. మా సిబ్బంది మీ వద్దకు వచ్చినప్పుడు సహకరించి, నగదు చెల్లించి, రసీదు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్త శివ, బెస్త రవితో పాటు బృందాల సభ్యులు పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116




# విశ్రాంత ఎంపీడీవో నరసింహమూర్తి నిధుల దుర్వినియోగంపై విచారణ!!

## రూ.16 లక్షలు దుర్వినియోగం అయినట్లు కలెక్టర్‌కు..

**లేపాక్షి మేజర్ న్యూస్:-** మండల కేంద్రమైన లేపాక్షి లోని మండల పరిషత్ విశ్రాంత మండల అభివృద్ధి అధికారి నరసింహమూర్తి హయాంలో జరిగినట్లుగా వస్తున్న నిధుల దుర్వినియోగం ఆరోపణలపై బుధవారం జిల్లా అధికారులు విచారణ చేపట్టారు. ఈ మధ్యకాలంలో కలెక్టర్ కు విశ్రాంతి ఎంపీడీవో నరసింహమూర్తి నిధులు దుర్వినియోగం చేసినట్లు ఫిర్యాదు చేసినట్లు సమాచారం . ఈ విషయమై వెంటనే జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓను నిధుల దుర్వినియోగం పై విచారణ చేపట్టాలని ఆదేశించారు. జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు పెనుకొండ డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ రామకృష్ణ మండల కార్యాలయంలో బుధవారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. గతంలో ఎంపీడీవోగా పనిచేసిన నరసింహమూర్తి నిధులను నిబంధనలకు విరుద్ధంగా డ్రా చేశారని ఫిర్యాదులపై కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలోని క్యాష్ బుక్స్, పనులకు సంబంధించిన వోచర్లు మరియు ఇతర కీలక రికార్డులను విచారణాధికారి రామకృష్ణ క్షుణ్ణంగా పరిశీలించి బ్యాంక్ నందు డ్రా చేసిన చెక్కులను కూడా ఫోటో కాపీ తీసుకురావాలని స్థానిక అధికారులకు ఆదేశించారు.

**నివేదిక సమర్పణ:** విచారణలో తేలిన అంశాలను సమగ్ర నివేదిక రూపంలో జిల్లా పరిషత్ సీఈఓకు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని విచారణాధికారి స్పష్టం చేశారు.

# పాఠశాలల్లో విద్యార్థినులకు ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాలు

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** జిల్లాలో జరుగుతున్న మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా ఈరోజు ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, మోడల్ పాఠశాలల్లో విద్యార్థినులకు ఆత్మరక్షణ శిక్షణ అందించారు. మహిళల భద్రత, ఆత్మవిశ్వాసం, స్వీయ రక్షణపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. చిన్న వయసులోనే బాలికలకు ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్పించడం ద్వారా భవిష్యత్తులో వారు ధైర్యంగా ముందుకు సాగేందుకు ఇది దోహదపడుతుంది. కార్యక్రమ విశేషాలు: కరాటే, తైక్వాండో వంటి ప్రాథమిక ఆత్మరక్షణ విధానాలపై శిక్షణ అపరిచితుల నుంచి రక్షణ పొందే జాగ్రత్తలపై సూచనలు అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి అనే అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శనలు మహిళా సహాయ కేంద్రాల సంప్రదింపు సంఖ్యలు,



చట్టపరమైన హక్కులపై అవగాహన మానసిక ధైర్యం, శారీరక దృఢత్వంపై మార్గనిర్దేశం ఈ కార్యక్రమాల్లో మహిళా పోలీసు సిబ్బంది, క్రీడా శిక్షకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని విద్యార్థినులకు ప్రాయోగికంగా శిక్షణ అందించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సూచనలు శ్రద్ధగా ఆలకించారు.

**అధికారుల సందేశం:** బాలికలు తమ భద్రతపై అవగాహన కలిగి ఉండటం సమాజానికి అత్యంత అవసరమని అధికారులు పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలోనే ఆత్మరక్షణ శిక్షణ అందించడం ద్వారా బాలికలు మరింత ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుగుతారని తెలిపారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని వెల్లడించారు.



# దొంగతనం చేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి

– టూ టౌన్ సీఐ రెడ్డప్ప

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో నారాయణస్వామి (35) తో పాటు మరో ముగ్గురు దొంగతనం చేయడానికి వెళ్లారు. ఈ సందర్భంలో ఓ ఇంటిలో దొంగతనం చేస్తుండగా కుటుంబ సభ్యులు గమనించి కేకలు వేయడంతో స్థానిక ప్రజలు గుమికూడి ఆ దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నం చేశారు. దొంగలు పరిగెత్తడంలో కేతిరెడ్డి కాలనీ ముందు రైల్వే స్తంభం కు నారాయణస్వామి తగలడంతో, జారి కింద పడ్డాడు. తదుపరి కేతిరెడ్డి కాలనీ ప్రజలు చెట్టుకు కట్టేసి డైల్ 100 కు ఫోన్ చేశారు. డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న 2 టౌన్ సీఐ రెడ్డప్పతో పాటు సిబ్బంది అక్కడికి చేరుకొని నారాయణస్వామిని వైద్య చికిత్సల నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య చికిత్సలు పొందుతూ తలకు తీవ్రంగా గాయం కావడంతో దొంగ మృతి చెందాడని తెలిపారు. దొంగతనం చేయడానికి నారాయణస్వామి తో పాటు మరో ముగ్గురు బళ్లారి పట్టణంలోని నగిరికేరే అను ఏరియాకు సంబంధించిన వారు అని విచారణలో తేలిందని తెలిపారు. చెట్టుకు కట్టేసి మృతుని కొట్టారా లేదా అన్న విచారణ చేపట్టినట్లు తెలిపారు. తదుపరి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతునికి వివాహమయ్యింది. కానీ భార్యకు దూరంగా ఉంటున్నాడని తెలిపారు.

# ఆర్టీసీ సిబ్బందితోనే విద్యుత్ బస్సులు నిర్వహించాలి..

### ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు...

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఆర్టీసీలో ప్రవేశ పెట్టదలచుకున్న విద్యుత్ బస్సులను ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహించాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరావు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కౌన్సిల్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా దామోదర్ రావు మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీలో ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడం సంస్థ భవిష్యత్తుకు తీవ్ర ముప్పు అన్నారు. ఈ విధానం కొనసాగితే ఆర్టీసీ సొంత బస్సుల వాటా క్రమంగా తగ్గిపోతుందని, సంస్థ ఆదాయ వనరులు ప్రైవేట్ ఆపరేటర్ల చేతిలోకి వెళ్లి ఆర్టీసీ ఆర్థికంగా బలహీన పడే ప్రమాదం ఉందన్నారు. లాభాదాయక మార్గాలు ప్రవేటుకు, నష్టాల మార్గాలు ఆర్టీసీకి మిగిలే పరిస్థితి ఏర్పడి భవిష్యత్తులో ప్రజా రవాణా వ్యవస్థ



కనుమవుతుందన్నారు. ఆర్టీసీలో ప్రభుత్వం ప్రవేశపెట్టాలనుకుంటున్న విద్యుత్తు బస్సులన్నీ ఆర్టీసీ ద్వారా నిర్వహించేలా చర్యలు తీసుకొని, ఆర్టీసీ సిబ్బందితోనే విద్యుత్ బస్సులు వినియోగించేలా చూడాలన్నారు. విద్యుత్తు బస్సుల పేరుతో ఏపీఎస్ ఆర్టీసీని ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యలను ప్రభుత్వం నిర్మించుకోవాలని, ప్రధానమంత్రి ఈ -బస్ పథకం పేరుతో పూణే కు చెందిన పినకల్ కంపెనీకి 11 డిపోల పరిధిలోని 12 స్థలాలను కేటాయించాలన్న నిర్ణయం ఆర్టిసి భవిష్యత్తుకు ప్రమాదకరమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నర్సయ్య తెలిపారు. విద్యుత్, సిఎన్జి, డీజిల్ బస్సులు ఆర్టీసీ సిబ్బందితోనే నడపాలని, డిపోలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే నిర్ణయాలు రద్దు చేయాలని, విద్యుత్ బస్సుల మౌలిక వసతులను ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇవ్వవలసిన పెండింగ్ డిఏ బకాయిలు, 11వ పిఆర్సి అరియర్స్ వెంటనే చెల్లించాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఐఆర్ ప్రకటించి వెంటనే 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు గ్రాట్యూటీ, టెర్మినల్ ఎన్కాష్మెంటును ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్యదర్శి నబి రసూల్ పేర్కొన్నారు. సమావేశంలో జోనల్ నాయకులు శేఖర్, బాబయ్య, అరుణమ్మ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణస్వామి, కోశాధికారి రమణప్ప, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తున్న సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలి

### సిఐటియు నేతల డిమాండ్

### నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద నిరసన

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సూపరింటెండెంట్ మొండి వైఖరి కార్మికుల పాలిట శాపంగా



మారిందని కోర్టు ఉత్తర్వులను సైతం ధిక్కరిస్తూ వ్యవహరిస్తున్న తీరుపై ఆసుపత్రి సూపరింటెడెంట్ ను వెంటనే సస్పెండ్ చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోర్టు 50 సంవత్సరాల పైబడిన వారిని విధులలో తొలగించమని ఎక్కడ కూడా ఉత్తర్వులు జారీ చేయకపోయినా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన ఉన్నతాధికారులు తమ ఇష్టం వచ్చిన వ్యవహారంతో కార్మికులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిఐటియు నాయకులు మండిపడ్డారు. చంద్రబాబు బంధువు భాస్కర్ నాయుడు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన ఉన్నతాధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అందించారని అందుకే వీరు ఆయనకు తొత్తులుగా వ్యవహరిస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుతంగా గత 100 రోజుల నుంచి అనేక విధాలుగా తమ నిరసన వ్యక్తం చేశామన్నారు. కార్మికులకు తీరని అన్యాయం చేసిన వ్యవహారంతో ఉన్నతాధికారులకు నివేదిక అందించిన నేపథ్యంలో వారు కార్మికులకు మద్దతుగా నిలిచారని తెలిపారు. కానీ ఇక్కడి అధికారులు మాత్రం తమ నిర్లక్ష్య వైఖరితో కార్మికులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారి మొండి వైఖరిని నిరసిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిరెడ్డి నాగేంద్ర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం : సిపిఎం.

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు కొందరు డాక్టర్లు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి విమర్శించారు .నిన్నటి రోజు ప్రభుత్వ హాస్పిటల్స్ లో డాక్టర్ల నిర్లక్ష్యం వలన ఒక నిండు ప్రాణం బలైపోయినదని తెలిపారు. కాన్పు కోసం గత నెల 27 వ తేదీన ప్రభుత్వ హాస్పిటల్ లో చేరగా డాక్టర్లు సరైన వైద్యం చేయకపోవడంతో పురిటిలోనే శిశువు చనిపోవడం జరిగిందని ఇది పూర్తిగా డాక్టర్ల నిర్లక్ష్యంతోనే జరిగిందని ఒక డాక్టర్ తక్షణమే ఆపరేషన్ చేస్తే తప్ప కడుపులో ఉన్న బేబీని కాపాడలేమని చెప్పగా మరొక డాక్టర్ గతంలో ఈమెకు మూడు సార్లు కాన్పు జరిగిందని కావున సిజేరియన్ అక్కర్లేదని నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బేబీ చనిపోయిందని విమర్శించారు. హాస్పిటల్ లో డాక్టర్లు నిర్లక్ష్యంతో పాటు సరైన వైద్య సదుపాయాలు లేవని ఇంత పెద్ద గవర్నమెంట్ హాస్పిటల్ లో ఎమర్జెన్సీ వార్డులో ఒక్క బీపీ ఆపరేటర్ తోనే వైద్యం చేస్తున్నారని రాత్రి పూట ఎవరైనా పేషెంట్ వస్తే బీపీని చూసే పరిస్థితి కూడా లేదని విమర్శించారు. రాత్రి సమయంలో ఎవరైనా హాస్పిటల్ కి వస్తే డ్యూటీ డాక్టర్లు ఉండడం లేదని మెడికల్ కాలేజీలో చదువుతున్న విద్యార్థుల చేతనే వైద్యం చేయిస్తున్నారని ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో చాలామంది ఆరోగ్యం ప్రమాదంగా తయారవుతుందని విమర్శించారు.హాస్పిటల్ లో ఎండోస్కోపీ కూడా లేదని గతంలో చేప ముళ్ళు గొంతులో ఇరుక్కుని హాస్పిటల్ కి రాగ డాక్టర్ల నిర్లక్ష్యంగా ముళ్ళు లేదని మీరు భోజనం చేసినప్పుడు ఆ ముళ్ళు గుచ్చుకొని మీకు నొప్పి వస్తుందని చెప్పి ఆ పేషెంట్ ను ఇంటికి పంపించారు . వారు ఇంటికి పోయిన తర్వాత గాలి ఆడక తీవ్ర అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్ లో జాయిన్ అయి వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకున్నారని తెలిపారు. ఇక్కడ ఉన్నటువంటి డాక్టర్లు కొందరు డబ్బులకు కక్కుర్తి పడి సరైన వైద్యం చేయడం లేదని ఏ డాక్టర్ ఎప్పుడు వస్తారో సూపరిండెంట్ గారికి కూడా తెలియట్లేదని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మన ఉమ్మడి జిల్లా నుండి ఉన్న అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సదుపాయాలు కల్పించట్లేదని విమర్శించారు. తీవ్రమైన సంఘటనలు జరిగినప్పుడు హడావుడిగా కమిటీలు వేసి చర్చించడం తప్ప భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదని విమర్శించారు. ఈ సంఘటన పట్ల సిపిఎం పార్టీ నాయకులు ఈరోజు అనంతపురం సూపరిండెంట్ ని కలవగా పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు ప్రజలకు సరైన వైద్యం అందించే విధంగా కృషి చేయాలని కోరారు.

# భక్తి శ్రద్ధలతో ఇఫ్తార్ విందు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగర పరిధిలోని ప్రశాంతి నగర్ లో అత్యంత భక్తి శ్రద్ధలతో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని మసూద్ ఖాన్ అండ్ బ్రదర్స్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, నగరం మేయర్ మొహమ్మద్ వసీం సలీం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నేత ఫయాజ్ భాష, అనంతపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏకేఎస్ ఫయాజ్, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్ల బేగ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మసూద్ ఖాన్ అండ్ బ్రదర్స్ నేతృత్వంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో వారు మైనార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. కుల మతాలకు అతీతంగా వివిధ వర్గాలకు చెందినవారు ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. వారితో కలిసి సామూహికంగా ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొని వారి చేత ఇఫ్తార్ ను విరమింప చేశారు. ఈ సందర్భంగా మౌలానా ప్రత్యేక దువా కార్యక్రమాన్ని ఆచరించారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ దువా చేసిన మౌలానా ప్రతి ఒక్కరికి అల్లాహ్ కృప దయ కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నమాజ్ ముగిసిన తరువాత ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ కు హాజరైన వారికి వారి చేత భోజనాన్ని వడ్డించారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉన్నవారికి ఇఫ్తార్ అందించడం ఎంతో గొప్ప కార్యమని అల్లాహ్ కృపా దయ జాలి కలిగిన వారికి ఇలాంటి గొప్ప అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారితోనే కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అనంతచంద్రారెడ్డి సత్యనారాయణరెడ్డి కార్పొరేటర్ ఇసాక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు శంషుద్దీన్, వేముల నదీమ్, మహమ్మద్ ఆసిఫ్ మహబూబ్ బాషా ఉమ్మడి మదన్మోహన్ రెడ్డి, గరీబ్ కా దర్ద్ జిలాన్, మసూద్ ఖాన్ జబీర్ ఖాన్ ఇనాయత్ ఖాన్ యాసీన్ ఖాన్ ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

> ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, వైఎస్ఆర్సిపి మైనార్టీ నేత ఫయాజ్ భాష, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఏకేఎస్ ఫయాజ్, జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్

### పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేత

పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేదలకు రంజాన్ తోఫా కార్యక్రమాన్ని మసూద్ ఖాన్ అండ్ బ్రదర్స్ జబీర్ ఖాన్ ఇనాయత్ ఖాన్ యాసీన్ ఖాన్ ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా రంజాన్ తోఫాను అందించారు. పేద ముస్లింలు ఈ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో అందరితో సమానంగా జరుపుకునేందుకు గొప్ప మనసుతో వారి పండుగను జరుపుకునేందుకు తన వంతు సహకారాన్ని అందించిన మసూద్ ఖాన్ సోదరులను అనంత వెంకటరామిరెడ్డి నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటివారు సమాజానికి ఎంతో ఆదర్శప్రాయులని కొనియాడారు. వారి చేతులమీదుగా వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.







## బిజెపి యువ మోర్చా ఉపాధ్యక్షులుగా హరీష్ నియామకం

**పెనుకొండ, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీయువ మోర్చా శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షునిగా ఎం.హరీష్ ను పార్టీ అధిష్టానం ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నూతన ఉపాధ్యక్షులు హరీష్ మాట్లాడుతూ బిజెపి పార్టీ యువతకు ప్రాధాన్యతనిచ్చే పార్టీ అన్నారు. తనపై



నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, భారతీయ యువ మోర్చారాష్ట్ర అధ్యక్షులు ఎస్. సునీల్ రెడ్డి, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు వంశీ కృష్ణ, యువమోర్చా జిల్లా అధ్యక్షులు కుళ్లాయప్ప హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను పదవిగా కాకుండా సేవ అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువతలో జాతీయ భావన, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని వెల్లడించారు. ప్రతి మండలంలో యువతను సంఘటితం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహించి ప్రజలకు,లబ్ధి దారులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూస్తానని పేర్కొన్నారు.

## ఎంపీడీఓ వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన కూటమి నేతలు

**ధర్మవరంరూరల్, మార్చి 4(మేజర్ న్యూస్):** ధర్మవరం మండల ఎంపీడీగా భాధ్యతలు చేపట్టిన వెంకటేష్ కి బుధవారం మండల కూటమి నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి పుష్పగచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి సహకారంతో గ్రామాలభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీడీఓ తెలిపారు. ఎంపీడీఓను కలిసినవారిలో విజయసారథి, సర్పంచ్ ముత్యాలప్పనాయుడు, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, నందనాయక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యం.. రోగులకు శాపం!

### దాతలు అందిస్తున్న సామాగ్రి ఏమవుతోంది?
### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇదీ పరిస్థితి
### అధికారుల నిర్లక్ష్యం రోగుల దౌర్భాగ్యం
### ఇది నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తీరు..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి దాతల ద్వారా అందుతున్న అనేక రకాలైన సామాగ్రిని ఇక్కడి పెద్ద తిమింగలాల అధికారులు మింగేస్తున్నారని దీని ద్వారా రోగులకు ఏమాత్రం వాటి ప్రయోజనం కలగడం లేదంటూ తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు నిదర్శనం బుధవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోకి వైద్యం కోసం వస్తే గంటల తరబడి వేచి చూసిన తన భార్యను ఓపి కేంద్రం వరకు తీసుకెళ్లేందుకు ఎలాంటి వీల్ చైర్ అందుబాటులో లేకపోవడంతో ఇలా తన భర్త తన భార్యను తన భుజాల మీదకు మోసుకొని తీసుకెళుతున్న దృశ్యం అందరినీ కలచివేసింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం అందాలంటే ఇలాంటి దౌర్భాగ్యమైన పనులు తప్పనిసరిగా చేయాల్సిందే అంటూ విమర్శిస్తున్నారు. నోడల్ అధికారులు ప్రత్యేక అధికారులు ఆర్ ఎం ఓ లు ఎందరు ఉన్న వారు తమ క్యాబిన్ వదిలి రారు కేవలం ఆర్డర్స్ పాస్ చేసుకుంటూ కాలం గడుపుతారే తప్ప రోగులు పడుతున్న బాధలు వారికి ఏమాత్రం పట్టవు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితికి నిదర్శనంగా దర్శనమిస్తున్న ఇలాంటి చిత్రాలను చూసి తాము ప్రతినెలా తీసుకునే జీతం కోసం కనీసం వైద్యం అందించాలనే ఇంగిత జ్ఞానాన్ని తెచ్చుకోండి మహాప్రభు అంటూ కోరుతున్నారు. కేవలం దౌర్భాగ్యపు మాటలు మాట్లాడి కాలాన్ని గడిపేస్తున్నారు.





## “అత్యవసర సమయాల్లో రక్తమే జీవరేఖ”

### వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ అలం వెంకట నరసానాయుడు.

**నార్పల మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని అలం కాంప్లెక్స్ లో వెంకట్ వకుళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.వెంకట్ వకుళ ఫౌండేషన్ పిలుపు మేరకు దాదాపు 507 మంది స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసినట్లు ఎన్టీఆర్ ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించడం అభినందనీయం అన్నారు. పుట్టిన రోజు వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల సహాయార్థం కోసం మా వంతుగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.రక్తం కోసం అనేక మంది పేదప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు, ప్రజల అవసరాల కోసం నిరంతరం రక్తదాన శిబిరాలు కొనసాగిస్తానని అకాంక్షించారు.రక్తం దానం చేయడం అంటే మరొకరి ప్రాణాన్ని కాపాడటమేనని అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అలాంటి దానాన్ని చేయడానికి ముందుకు వచ్చిన దాతలకు పేరుపేరునా అభినందనలు తెలిపారు. అదే విధంగా ముస్లింలు అనేక మంది రోజాలో ఉన్న కూడా రక్తదానం చేశారు.రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు, ప్రసంశాపత్రాలు




వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ అలం వెంకట నరసానాయుడు చేతులు మీదుగా అందజేశారు. అలాగే అందరికీ భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేశారు.ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతినిధి మాట్లాడుతూ వేసవికాలంలో ఎవరు కూడా రక్తదానం ఇవ్వడానికి ముందుకు రారు కానీ ఇలాంటి సమయంలో కూడా దాదాపు 507 మంది రక్తదానం ఇవ్వడం చాలా సంతోషకరమని తెలిపారు.

# హామీలు ఇవ్వడం.. ప్రజలను వంచించడం చంద్రబాబుకు అలవాటే!!

### – సూపర్ సిక్స్ హామీల పేరుతో దగా
### – వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చాక విస్మరించడం చంద్రబాబుకు ఆలవాటేననీ వైసీపీ జిల్లా అధ్యక్షులు మండల వెంకటరామిరెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పేరుతో హామీలు ఇచ్చి సీఎం అయ్యాక తొలి ఏడాది ఒక్క హామీనీ అమలు చేయలేదనీ,ఆ తర్వాత అరకొరగా అమలు చేసినా లబ్ధిదారుల్లో కోత పెట్టారనీ విమర్శించారు.కూటమి ప్రభుత్వం రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చింది. ఈ రోజు వాటిని అమలు చేయాలని అడిగితే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు.హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో నిరుద్యోగ భృతి ఇవ్వలేదనీ,18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా ఇస్తానన్న రూ.1500 ఏమైంది? 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని రెండేళ్లు కావస్తున్నా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు.ఉద్యోగులకు ఒక డీఏతో సరిపెట్టారనీ, ఐఆర్ లేదనీ,. పీఆర్సీ లేదన్నారు. గత ఎన్నికల ముందు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు అనేక హామీలు ఇచ్చారు. 21 నెలలు అవుతున్నా అమలు చేయలేదన్నారు. వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు గ్రాట్యుటీ చెల్లించడంతో పాటు ఇతర డిమాండ్ల సాధన కోసం విజయవాడలో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం వ్యవహరించిన తీరు దారుణం అన్నారు.చర్చలకు పిలుస్తామని చెప్పి తెల్లవారుజామున శిబిరాల్లోకి దూరి దాడులు చేస్తారా? మహిళలు అని కూడా చూడకుండా లాఠీచార్జ్ చేయడం ఏంటి? కొందరు మగ పోలీసులు అంగన్‌వాడీ కార్యకర్తల పట్ల అనుచితంగా ప్రవర్తించారనీ విమర్శించారు. పోలీసుల లాఠీచార్జ్ సమయంలో అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబిరాణికి గాయాలు కూడా అయ్యాయని మండిపడ్డారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరితే అంగన్‌వాడీలపై కర్కశంగా వ్యవహరిస్తున్నారనీ ధ్వజమెత్తారు. గతంలో విద్యుత్ చార్జీలు తగ్గించాలని




కోరితే గుర్రాలతో తొక్కించిన చరిత్ర చంద్రబాబుది అన్నారు. ఎన్నికల సమయంలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కలిసి ఉమ్మడిగా హామీలు ఇచ్చాయి. వాటిని అమలు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయనీ మండిపడ్డారు. అంగన్‌వాడీలతో పాటు ఆశ కార్యకర్తల ఆందోళనల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యం అవుతుందనీ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మోసం జరిగిందనీ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. పప్పుశనగ, మొక్కజొన్న రైతులు మద్దతు ధరల్లేక అవస్థలు పడుతున్నారు. అయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదన్నారు.పోలీస్‌శాఖలో కొందరు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు. అలాంటి వారు తప్పకుండా చట్టపర చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాప్రతినిధులు ‘దోచుకో..దాచుకో..పంచుకో’ అనే రీతిలో వెళ్తున్నారనీ విమర్శించారు.పారిశ్రామిక ప్రగతి అంటూనే పరిశ్రమలు పారిపోయే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు.అనంతపురం జిల్లా తమ్మి సముద్రంలో పరిశ్రమ స్థాపించడానికి 121 ఎకరాలను జిన్ ఫ్రా కంపెనీకి కేటాయించారు. శ్రీసత్యసాయి జిల్లా గుడిపల్లి వద్ద ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్‌కు 70 ఎకరాలు కేటాయించారు. కానీ వాళ్లు తమకు కేటాయించిన భూముల్ని వద్దనుకుని వెళ్లిపోతున్నారన్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు కమీషన్లు ఇవ్వలేక ప్రభుత్వం ఇచ్చిన భూములు సైతం వద్దనుకుని వెళ్లిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాప్రతినిధులు 20 నెలలుగా దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. హామీలను నెరవేర్చే విషయంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు.అమరావతిని సీఎం చంద్రబాబు రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మార్చేస్తున్నారన్నారు.2014 నుంచి 2019 వరకు రాజధాని పేరుతో ఎలాంటి అభివృద్ధి చేయలేదు. రాజధాని ఎక్కడ వస్తుందో ముందే లీకులు ఇచ్చి తనకు కావాల్సిన వాళ్లు భూములు కొనుక్కునేలా చేశారు. తొలి దశలో సేకరించి 53 వేల ఎకరాల్లో ఎలాంటి అభివృద్ధి చేయకుండా మళ్లీ భూసేకరణ అంటున్నారు. ఈ 21 నెలల్లో ఏకంగా 47 వేల కోట్ల రూపాయలు అమరావతి పేరుతో అప్పు చేశారు. అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ సిటీ అంటే ఇదేనా? 53 వేల ఎకరాల్లో అభివృద్ధి చేయడానికే వందేళ్లు పడుతుందని ప్రభుత్వమే బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు తెలియజేసింది. ఇప్పుడు 1.75 లక్షల ఎకరాల్లో రాజధాని విస్తరణకు ఇంకెన్నేళ్లు పడుతుంది? ఎంత ఖర్చవుతుంది?ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. రియల్ ఎస్టేట్ కంపెనీ. దీనికి చంద్రబాబు సీఈఓ అన్నారు.రాజధానికి మేం వ్యతిరేకం కాదనీ, నిర్మాణాలకు అనువుకాని ప్రదేశాల్లో కట్టడాలు చేపట్టడం తప్పు అన్నారు. 53 వేల ఎకరాల్లో అభివృద్ధికే లక్ష కోట్లు అవసరమైతే.. 1.75 లక్షల ఎకరాల్లో అభివృద్ధికి ఎంత కావాలి? అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాలు తప్పితే మరో గత్యంతరం లేదన్నారు. ఈ సమావేశంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## గడపగడపకు సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి...

### జిల్లా కార్యదర్శి యం. వేమయ్య యాదవ్

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కదిరి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం బుధవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలలో అగ్రగామిగా నిలిచిన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు అనే నినాదంతో ఈ నెల 1 నుండి 15 వరకు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాసమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారం కోసం మరియు నియోజకవర్గ అభివృద్ధి కోసం కావాల్సిన నిధులు గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్ సహాయ, కార్యదర్శి హసన్, టౌన్ కార్య దర్శి లియాకత్ ఆలీ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మధు నాయక్ సిపిఐ సినియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి ,మండల కార్యదర్శులు ఈశ్వరయ్య, రాజారెడ్డి, శ్రీరాములు నాయుడు, రమణ, చౌడప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మహేంద్ర, మహిళా సంఘం నాయకులు శోభ, సాఫియా పార్టీ నాయకులు రవి, రెడ్డప్ప, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న

### మండల జనసేన నాయకులు



**అమరాపురం మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గంలో జరిగిన జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అమరాపురం మండలం జనసేన పార్టీ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ ధనుంజయ మరియు శివకుమార్ యాదవ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం నందు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి టి రంగస్వామి నేతృత్వంలో నిర్వహించిన జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ ధర్మవరం మధుసూదన్ రెడ్డి మరియు హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ రియాజ్ హాజరైనట్లు వారు తెలిపారు. అలానే ముఖ్యంగా జనసేన సాధకులకు నాయకులకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసి సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు స్పష్టంగా వివరించి వేలాది సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేసే విధంగా కృషి చేయాలని వారు జనసేన శ్రేణులకు సూచించినట్లు తెలిపారు. అనంతరం వారికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించినట్లు వారు పేర్కొన్నారు.

## జనసేన రంగ్ తరంగ్..

### జనసేన నాయకులు తేజేష్ కుమార్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు.. ముఖ్య అతిథులుగా హాజరైన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి వరుణ్, బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్, జనసేన రాష్ట్ర నాయకులు, స్వర్ణాంధ్ర డైరెక్టర్ భవాని రవికుమార్ జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు పోస్టర్లు ఆవిష్కరణ..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** జనసేన రంగ్ తరంగ్ అనంత పురవీధులను రంగుల మయం చేసింది. బుధవారం జనసేన నాయకులు తేజేష్ రాయల్ ఆధ్వర్యంలో స్థానిక కమలానగర్ లో హోలీ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన



జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి వరుణ్, బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్, జనసేన రాష్ట్ర నాయకులు, స్వర్ణాంధ్ర డైరెక్టర్ భవాని రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టీసీ వరుణ్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ.. రాష్ట్ర ప్రజల జీవితాల్లో రంగులు నింపుతున్నారన్నారు. ఇలాంటి సాంప్రదాయ వేడుకలను అట్టహాసంగా నిర్వహించిన తేజేష్ కు అభినందనలు తెలిపారు. స్థానిక యువత, మహిళలు హోలీ వేడుకల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని పరస్పరం రంగులు పూసుకున్నారు.

### జనసేన ఉద్యమి సభ్యత్వ పోస్టర్లు ఆవిష్కరించిన టిసి వరుణ్..

జనసేన ఉద్యమి సభ్యత్వ పోస్టర్లను జనసేన జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్ ఆవిష్కరించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విధానాల పట్ల ఆకర్షితులైన ఔత్సాహికులకు సభ్యత్వం ఇవ్వడం మా బాధ్యత అన్నారు. స్థానికంగా ఉన్న యువత, మహిళలు జనసేన సభ్యత్వం తీసుకునేందుకు ఆసక్తి చూపారు. కమలానగర్ స్థానిక ప్రజలతో టిసి వరుణ్ ఆప్యాయంగా మాట్లాడుతూ సభ్యత్వ కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. క్షేత్రస్థాయిలో శ్రేణులు పర్యటించి పవన్ కళ్యాణ్ ఆశయాలను వివరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా సహాయ కార్యదర్శిలు ఆవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, నగర కార్యదర్శిలు శేషాద్రి సంపత్, అంజి, కార్యక్రమాలు కమిటీ సభ్యులు సంతోష్, చిన్న వీరమహిళలు శ్యామల, శైలజ, శరణ్య, నాయకులు 15వ డివిజన్ ఇంచార్జ్ జయ కృష్ణ, పూల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అనాథ ఆశ్రమం..

### చేయూతనందిస్తూ.. మరింత మందికి సేవ

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురంలోని స్పందన అనాథ ఆశ్రమంలో హోలీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో నివసిస్తున్న పిల్లలు, వృద్ధులు ఎంతో సంతోషంగా హోలీ రంగులతో పండుగను జరుపుకున్నారు. రంగుల సందడి మధ్య నవ్వులు, ఆనంద క్షణాలు ఆశ్రమం మొత్తం హర్షాతిరేకంతో నిండిపోయాయి. ఈ సందర్భంగా చరణ్నంద మాట్లాడుతూ.. పండుగలు అనేవి కేవలం ఆనందం కోసమే కాకుండా పరస్పర ప్రేమ, ఐక్యత, కుటుంబ బంధాన్ని పెంపొందించేవి అని తెలిపారు. ఎవరు లేని వారికి.. మేమున్నాం ఆకలి చావులు ఉండకూడదు, అనాథగా చనిపోకూడదు అనే నినాదంతో స్పందన సంస్థ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. సమాజంలోని దాతలు, సేవాభిలాషులు తమ వంతు సహకారం అందించి స్పందన సేవా కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



## శ్రీరామరెడ్డి త్రాగు నీరు ప్రతి గ్రామాల్లోకి సరఫరా చేయండి

### సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్, జడ్పిటిసి స్వారక్క నరసింహామూర్తి

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న శ్రీరాంరెడ్డి తాగునీటి పథకం సంపు ను సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తిలు సంపు వద్ద సిబ్బందితో మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పిఏబిఆర్ త్రాగునీరుని ప్రతి గ్రామానికి సరఫరా చేయాలని సిబ్బందిని కోరారు. అనంతరం విధుల్లో ఉన్నటువంటి సిబ్బందిని అడిగి మోటర్లు ఇతర యంత్రాల గురించి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో బాలాజీ నగర్ లోని టిడిపి కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్, శ్రీ రామ్ రెడ్డి తాగునీటి పథకం అధికారులతో సమీక్ష సమావేశం జరిగిన సమావేశం ఆధారంగా వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ రెడ్డి త్రాగునీరు సిబ్బందితో త్రాగునీటి సమస్య పరిష్కారం కొరకు వారిని భేటీ కావడం జరిగిందని, కావున అతి త్వరలో మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు శ్రీరామ్ రెడ్డి తాగునీరు సరఫరా చేయాలని ఇబ్బందులకు తెలియజేశారు. తద్వారా తాగునీటి సమస్య తగ్గుతుందని వారు పేర్కొన్నారు. ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య రాకూడదని శ్రీరామ్ రెడ్డి తాగునీటి సిబ్బందికి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ రెడ్డి పైప్ లైన్ సూపర్వైజర్ స్వామి, సిబ్బందులు మహేష్, సిద్దేశప్ప తదితరులు పాల్గొన్నారు.



## 12న ధర్మవరంలో మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమం

### - 100 మీటర్ల జాతీయ పతాకంతో ప్రతిజ్ఞ



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో ఈనెల 12న మాదిగ ద్రవ్యాల వ్యతిరేక ఉద్యమాన్ని వై బ్రాంట్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో దేశ యువత భవిష్యత్తుకు ప్రతిబంధకంగా మారిన మాదకద్రవ్యాలపై సమాజంలో విస్తృత చైతన్యం కలిగించేందుకు ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో దండి మార్చ్ 2.0 కార్యాచరణ రూపొందించబడింద ప్రతినిధులు పేర్కొన్నారు.. ఈ మహత్తర కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను బుధవారం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబుకి అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ ముత్యాలప్ప, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఓంప్రసాద్ మాట్లాడుతూ... ఈ మాదకద్రవ్యాల మహమ్మారిని అరికట్టాలనే దృఢ సంకల్పంతో, స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ దేశ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించేందుకు నిర్వహించిన దండి మార్చి (ఉప్పు సత్యాగ్రహం) స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, దేశ ప్రజల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో దండి మార్చ్ 2.0 కార్యక్రమాన్ని ఈనెల 12వ తేదీన ధర్మవరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించనున్నాము, ఈ కార్యక్రమంలో భాగంగా 100 మీటర్ల పొడవైన జాతీయ పతాకంతో వేలాదిమంది విద్యార్థులు, యువత పాల్గొనే భారీ ర్యాలీతో పాటు మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడుతుంది. విద్యార్థులు, యువకులు, ప్రజలు భారీగా పాల్గొని దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపేలా దండి మార్చ్ 2.0 కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరూ ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వాములై మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు పాత్ర పోషించాలని హరీష్ బాబు కోరారు.

## దళిత ఎమ్మెల్యేను అవమానించడం హేయమైన చర్య

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును దేవాలయంలో అవమానించడం హేమమైన చర్య అని బీఎస్పీ, ఎస్సీ జనసంఘ నాయకులు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ నాయకులు సాకే వినయ్ కుమార్, ఎస్సీ జన సంఘం నాయకులు మాల్యవంతం రాంప్రసాద్, దండోరా నాయకులు కేశగాల వెంకటేష్ మాట్లాడారు. నెమలి వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా తిరువూరు నియోజకవర్గ దళిత ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రోటోకాల్ ప్రకారం స్వామివారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వెళ్తున్న సమయంలో అడ్డుకోవడం అత్యంత దురదృష్టకరమని నాయకులు పేర్కొన్నారు.దేవాలయ ప్రాంగణంలో ప్రజాప్రతినిధిని కులం ఆధారంగా అవమానించడం రాజ్యాంగ విరుద్ధమని, ఇది కేవలం ఒక ఎమ్మెల్యేపై జరిగిన దాడి మాత్రమే కాకుండా సమానత్వ సూత్రాలపై జరిగిన దాడి అని వారు అన్నారు. సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేసి గొడవ వాతావరణం సృష్టించడం చట్ట విరుద్ధ చర్య అని ఖండించారు.బి . ర్ . అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని గుర్తు చేశారు. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం ప్రకారం వెంటనే కేసులు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులపై జరిగే వివక్షను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం బహుజన సమాజ్ పార్టీ , (ఏపీ ఎమ్మార్పీఎస్) మరియు యసి జన సంఘం ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్ భారత్ పార్టీ ధర్మవరం ఇన్చార్జి ధారా శంకర్, ఎస్సీ జన సంఘం రాష్ట్ర కార్యదర్శి నిడిగల్లు ధను, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు కామిరెడ్డిపల్లి ఆనంద్, ప్రదీప్, ప్రజా నాయకులు మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఎ పునరుద్ధరణ చేయాలని కోరుతూ దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :**-మండల కేంద్రంలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం దగ్గర ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ చేయాలని కోరుతూ దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిన్న ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓనల్లప్ప బుక్కరాయసముద్రం గ్రామ సర్పంచ్ ఏ పార్వతి,ఎంఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్ర, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ కుళ్లాయప్ప సిఐటియు మండల కార్యదర్శి సి నాగేంద్ర ఎమ్మార్పీఎస్ రంగాపురం పుల్లప్ప, డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎ.ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పుల్లయ్య డివైఎఫ్ఐ నాయకులు అంకాలు అనుమంతు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు నాగేంద్ర, పవన్ కళ్యాణ్ అశోకు రఘువీరా చేతివృత్తిదారుల సంఘం నాయకులు, వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురము నిత్యం కరువులు, వలసలు, ఆత్మహత్యలు, విద్యం, వైద్యం సదుపాయాలు లేని జిల్లాగా ఆర్డీటి రాక ముందు ఉన్న పరిస్థితి. 1969లో ఫాదర్ విన్సెసెంట్ ఫెర్రర్ కుటుంబం అనంతపురము లో సేవలు చేయడానికి వస్తే అనేక అవమానాలు, అటంకాలను భరించి తమ సంస్థ ద్వారా చాల పట్టదలతో ప్రజలను భాగస్వామ్యం చేసి సామాజిక తరగతులకు, జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేసారు. ఇప్పటి 56 సం॥రాలుగా తమ సంస్థకు వచ్చిన ప్రతి పైసాకు ప్రభుత్వాలకు లెక్కలు చెబుతున్న సంస్థ ఆర్డిటి . కులాలు, మతాలకు అతీతంగా పని చేస్తున్న సంస్థ. ఎక్కడా మతపరమైన అంశాలను ప్రస్తావించడం, ప్రచారం చేసిందనేకి ఒక్క ఆధారంలేదు. లక్షాలాది మంది జిల్లా ప్రజలకు సేవలు చేస్తున్న ఆర్డీటి సంస్థపై మోడి ప్రభుత్వానికి కన్నుపడింది. కారణం విదేశీ సంస్థల నుండి నిధులు తీసుకుంటున్న సంస్థలపై నిఘా పెట్టి వేధించడం పెరిగింది.చేసే సేవల నుండి ప్రజలను దూరం చేసేందుకు ఎఫ్ సి ఆర్ ఎ చట్ట సవరణ తెచ్చింది. మోడి ప్రభుత్వానికి మద్దత్తు ఇస్తున్న టిడిపి కూటమి ప్రభుత్వం తక్షణం చర్చలు జరపాలి, విదేశీ నిధుల రాకుండా చేయాడాన్ని విరమించుకోవాలని దళిత, గిరిజన ప్రజా సంఘాలు కోరాయి. ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రాక పోవడంతో సేవలు నిలిచిపోకుండా ఆర్డిటి సంస్థకు చెందిన ఆస్తులను అమ్ముతున్నట్లు ప్రకటన ఇచ్చింది. అయిన పాలకుల్లో చలనం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో తిరిగి ప్రజా ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తున్నది. ఇప్పుడు కూడా సంస్థల సేవలకు, నిధుల వినియోగానికి అనుమతుల కోసం చొరవ చూపాలని కోరుతూ దళిత, గిరిజన ప్రజా సంఘాల ధర్నాను నిర్వహించారు. ధర్నా అనంతరం మండల రెవెన్యూ అధికారులకు ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఎ పునరుద్ధరణ కోసం ప్రభుత్వానికి లేఖ రాయాలని మెమొరాండం ఇవ్వడం జరిగింది.




## ఆకట్టుకున్న బ్లెండర్స్ ప్రైడ్ డ్రింకింగ్ వాటర్ క్యాంపెయిన్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్ డ్రింకింగ్ వాటర్ ద వన్ అండ్ ఓన్లీ కొత్త క్యాంపెయిన్ ఆకట్టుకుంది. పెర్నాడ్ రికార్డ్ ఇండియా ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ దేబాశ్రీ దాస్ గుప్తా మాట్లాడుతూ..ఐసీసీ టీ 20 ప్రపంచ కప్పు, ప్రధాన నగరాల్లో ప్రభావితపరిచే అవుట్ డోర్ సైట్స్ సహా డిజిటల్, సోషల్ ప్లాట్ ఫాంలలో 360- డిగ్రీల సమీకృత కాంపైన్ ప్రారంభించబడిందని తెలిపారు. బ్రాండ్ సాంస్కృతిక నాయకత్వం విస్తృతంగా కనిపించడాన్ని ప్రోత్సహిస్తూ.. శక్తివంతం చేస్తోందన్నారు.




## కోతులు పట్టివేత.. సురక్షితంగా అడవిలో వదిలేసిన మున్సిపల్ సిబ్బంది...

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** హిందూపురం లో పలు ఏరియాలలో గత కొన్ని వారాలుగా కోతుల వల్ల ప్రజలకు సమస్యగా మారడం వలన మునిసిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా త్యాగరాజనగర్, మోతుకుపల్లి మరియు టీచర్స్ కాలనీ తది తర ప్రాంతాలలో మొత్తం 98 కోతులను పట్టుకుని బంధించడం జరిగిందినీ వాటిని సమీప అడవులకు చేర్చడం జరిగిందని సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ పేర్కొన్నారు.



## తాగునీటి సమస్యల పరిష్కారానికి హెల్ప్-లైన్ కేంద్రాలు

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి జిల్లాలో వేసవి కాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక హెల్ప్-లైన్ (ఎవశ్రీజూ-ాఊఅవ) నంబర్లను ఏర్పాటు చేసినట్లు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి మరియు ూజ ఆర్డబ్ల్యుఎస్, డిపిఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చునని, తాగునీటి ఎద్దడి, సరఫరాలో అంతరాయాలు, పైప్‌లైన్ లీకేజీలు మరియు ఇతర నీటి సంబంధిత సమస్యల గురించి తెలియచేయవచ్చునన్నారు.అందిన ఫిర్యాదులపై సంబంధిత మండల ఎంపీడీవో, ఆర్డబ్ల్యాఎస్ ఏఈ తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపడతారన్నారు. వేసవి తాపాన్ని తీర్చడానికి గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమైన హెల్ప్-లైన్ నంబర్లు

విభాగం / ప్రాంతం హెల్ప్-లైన్ నంబర్ జిల్లా స్థాయి కరువు నివారణ (Drought Cell) 9885721883

మడకశిర నియోజకవర్గం 9550306100
హిందూపురం నియోజకవర్గం 8247625245
పెనుకొండ నియోజకవర్గం 9885447204
పుట్టపర్తి నియోజకవర్గం 9490517016
కదిరి నియోజకవర్గం 6281434418
ధర్మవరం నియోజకవర్గం 8328462610.

జిల్లాలోని 32 మండలాల ఎంపీడీవో కార్యాలయాల్లో కూడా ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

మండలం హెల్ప్-లైన్ నంబర్లు
అగలి 9640674382/ 9493494890
ఆమడగూరు 8074663608 / 9494070153
అమరాపురం 8500555054 / 8008155892
బత్తలపల్లి 9666238088 / 9491361765
బుక్కపట్నం 9848730243 / 7794838796
చెన్నే కొత్తపల్లి 9398853004 / 8639202107
చిలమత్తూరు 9346805215 / 9182516321
ధర్మవరం 6300820464 / 9494369273
గాండ్లపెంట 9490085474 / 7013342093 / 9440177734
గోరంట్ల 9490624837 / 9393735500
గుడిబండ 9845322996 / 9493347614
హిందూపురం 9966925720 / 9441190997
కదిరి 9491864077 / 9346322398
కనగానపల్లి 9666440554 / 8885750459
కొత్తచెరువు 8074467328 / 7981542499
లేపాక్షి 7799048969 / 7793969658
మడకశిర 9490860192 / 7975769013
ముదిగుబ్బ 9866723524 / 9490054313
నల్లచెరువు 8297794996 / 9052398691
నల్లమడ 9491766865 / 9849636438
నంబులిపులికుంట 9704137303 / 7674986819
ఓబుళదేవరచెరువు 9491362411 / 9866548511
పరిగి 9493894606 / 7680898240
పెనుకొండ 8885388368 / 9160043945
పుట్టపర్తి 8008456110 / 8919952323
రామగిరి 9849915659 / 9959758504
రొద్దం 9731698864 / 9030130883
రొళ్ల 9490624634 / 9676509200
సోమందేపల్లి 8309774330 / 8985933586
తాడిమర్రి 9440635950 / 9963483677
తలుపుల 6305681917 / 7893356405
తనకల్లు 9381577563 / 8985730370

వేసవి దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

## జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో బుధవారం జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర జనసేన ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఒంగోలు అర్బన్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్,జనసేన అధికార ప్రతినిధి నిమ్మకాయల రాము,హిందూపురం ఇన్చార్జ్ ఆకుల ఉమేష్, మండల అధ్యక్షులు చక్రి, జిల్లా కమిటీ సభ్యులు నియోజకవర్గ నాయకులు ,జనసేన సాధకులు పాల్గొన్నారు.




## సిసి రోడ్డుకు భూమి పూజ చేసిన సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ :** మండలం లోని సంతేకొండాపురం పంచాయతీ లో కోనాపురం గ్రామం లో ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామలు సూచన మేరకు స్థానిక సర్పంచు మల్లెల వనిత మల్లికార్జున బుధవారం సి సి రోడ్స్ కు భూమి పూజ చేశారు గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే సహకారంతో ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలియజేశారు గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు ప్రజలు అందిస్తున్న సహకారం మరవాలేనిది అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దండు తిప్పేస్వామి పాపం పల్లి తిప్పేస్వామి హనుమంత రాయుడు,దండు కరేగౌడు గోపి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడు, ఎస్ ఆర్ సి చైర్మన్,రాజగోపాల్ కు పితృ వియోగం!

### బ్రాహ్మణపల్లిలో అంత్యక్రియలు!

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** టీడీపీ సీనియర్ నాయకులు, ఎస్ ఆర్ సి ఛైర్మెన్ రాజగోపాల్ చౌదరి తండ్రి ముత్తునేని శేషయ్య నాయుడు అనారోగ్య కారణాల బెంగుళూరు లో స్వర్గస్తులయ్యారు.





## సందిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డైరెక్టర్ రమణ

**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** మండల పీఏసీఎస్ డైరెక్టర్గా నియమితులైన పిన్నదర్రికి చెందిన అనుగుత్తి రమణ బుధవారం అనంతపురంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం అనంతపురంలోని సందిరెడ్డి శ్రీనివాస్ కార్యాలయంలో సాదరంగా జరిగింది. ఇటీవల తాడిమర్రి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన అనుగుత్తి రమణ , వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం, సహకార సంఘాల బలోపేతంపై తన దృష్టికోణాన్ని వివరించారు. ఈ సందర్భంగా సందిరెడ్డి శ్రీనివాస్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, మండలంలోని రైతుల సమస్యలను సమగ్రంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ డైరెక్టర్ కొంకా నాగార్జున, ప్రధాన కార్యదర్శి ఆర్వేటి ఆనంద్, ఎస్పీ పోతలయ్య, నిడిగల్లు నాయుడు, చిల్లా కాటమయ్య, కప్పల సుదర్శన్, జొన్నలగడ్డ రంగయ్య, గవిని గంగరాజు, సాకే గంగాధర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు ,కార్యకర్తలు అనుగుత్తి రమణ గారికి అభినందనలు తెలియజేస్తూ, ఆయన పదవీకాలంలో రైతులకు మరింత మేలు జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. సహకార వ్యవస్థను మరింత పారదర్శకంగా, రైతు కేంద్రితంగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అనుగుత్తి రమణ తెలిపారు.

## ఈనెల 7 న ఉచిత వైద్య శిబిరం

**హిందూపురం మేజర్ న్యూస్: -** హిందూపురం ఇండియన్ మెడికల్ అసోసియేషన్( ఐ ఎం ఏ) సౌజన్యంతో వైదేహి ఉమెన్ అండ్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7 న శనివారం పట్టణంలో ని ఐ ఎం ఏ హాల్( మున్సిపల్ ఆఫీస్ రోడ్డు) నందు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెట్రో నగరాల్లో ఉన్న కార్పొరేట్ వైద్యానికి దీటుగా మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో పేద ప్రజలకు




ఉచితంగా ఆరోగ్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రతినెల నిర్దేశించిన ఒక్కరోజు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ ఆరోగ్య వైద్య నిపుణులచే ఆరోగ్య వైద్య శిబిరంలో ఉచితంగా క్యాన్సర్ వైద్య పరీక్షలు,ఫిజీషియన్, గైనకాలజీ, మధుమేహం వైద్య పరీక్షలు, శిశు వులకుఆరోగ్య వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బ్రహ్మంగారి మఠంలో మాదిగ ముద్దుబిడ్డల జంట హత్య

### – రిలే నిరాహార దీక్షలో మండల ఎంఆర్పిఎస్ నాయకులు



**అమరాపురం మేజర్ న్యూస్ మార్చి 04:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వారి ఆదేశాల మేరకు కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠం మండలంలో జరిగిన ఇద్దరు మాదిగ బిడ్డల జంట హత్యలపై గత 20 రోజుల నుండి ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎం ఈ ఎఫ్ జాతీయ రాష్ట్ర జిల్లా నాయకత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ దోషులన్నీ శిక్షించాలని ఇప్పటికే ఉద్యమ కార్యాచరణ లో భాగంగా వారు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో అమరాపురం మండలం ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు శివకుమార్ మాదిగ తోటి నాయకులతో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షులు వై కే విశ్వనాధ్ మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు సొట్ట నరేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్ ఆర్ నరసింహప్ప మాదిగ హాజరై నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. అలానే మన మడకశిర నియోజకవర్గం నుండి అగలి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నరసింహామూర్తి, బిమ్ రాజు నువ్వు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## శ్రీ సాయి యేసు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్కు సీ బీ ఎస్ ఈ గుర్తింపు

### మండలంలో తొలి సీబీఎస్ఈ పాఠశాల

### గ్రామీణ విద్యార్థులకు సువర్ణావకాశం




**చిలమత్తూరు మేజర్ న్యూస్ :-** చిలమత్తూరు మండల విద్యారంగానికి శుభవార్త అందింది. మండల కేంద్రంలోని శ్రీ సాయి యేసు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సి బి ఎస్ ఈ నుంచి అఫిలియేషన్ లభించింది. సీబీఎస్ఈ బోర్డు పాఠశాలకు అఫిలియేషన్ నంబర్ 130838 కేటాయిస్తూ మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ ఓం ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు చిలమత్తూరు మండలంలో సీబీఎస్ఈ విద్యా విధానం అందుబాటులో లేకపోయిందని, ఇప్పుడు తమ పాఠశాల ద్వారా సీబీఎస్ఈ విద్యను గ్రామీణ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా నాణ్యమైన విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. సీబీఎస్ఈ అఫిలియేషన్ ద్వారా పాఠశాలలో ప్రామాణిక పాఠ్య ప్రణాళిక, ఆధునిక బోధన విధానాలు, సాంకేతిక ఆధారిత విద్యా విధానాలు అమలు చేయనున్నట్లు యాజమాన్యం తెలిపింది. విద్యార్థుల ప్రతిభను పెంపొందించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని వారు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత విద్య కోసం పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం కొంతవరకు తగ్గుతుందని, స్థానికంగా సీబీఎస్ఈ విద్య అందుబాటులోకి రావడం ఒక మంచి అవకాశమని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా జాతీయ స్థాయి పోటీ పరీక్షలు అయిన జె ఈ ఈ , నీట్ వంటి పరీక్షలకు సీబీఎస్ఈ సిలబస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠశాలకు సీబీఎస్ఈ గుర్తింపు లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. చిలమత్తూరు మండలంలో విద్యా అభివృద్ధికి ఇది కీలక ముందడుగుగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

## నేతాజీ స్కూల్ వార్షికోత్సవం

### ఘనంగా దేశభక్తి గీతాలతో విద్యార్థుల సందడి"

### పిల్లల సమగ్రాభివృద్ధికి పాఠశాల కృషి అభినందనీయం..!

నార్పల మేజర్ న్యూస్: మండల పరిధిలోని శ్రీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 2025--2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం విద్యా సంబరాలతో కళకళలాడింది. విద్యార్థుల అటపాటలు,కేరింతలు, నృత్యాలు,నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి. ప్రతి ప్రదర్శనలో పిల్లల ప్రతిభ, ఆత్మవిశ్వాసం స్పష్టంగా ప్రతిఫలించింది. ముఖ్య అతిథి హరిప్రసాద్ ప్రసంగం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అబ్బా టీవీ యాంకర్, చిన్నారి చిన్న పిల్లల హాస్పిటల్ ఫౌండర్ హరిప్రసాద్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ,"పిల్లల భవిష్యత్తు పుస్తకాల పరిమితిలో కాదు... వారి ఆలోచనా శక్తి, సృజనాత్మకత,ధైర్యసాహసాల్లో ఉంటుంది. ఇలాంటి వార్షికోత్సవాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయి" అని అన్నారు. పిల్లలకు మంచి మార్గదర్శకత్వం అందించే పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.

**తేజ జూనియర్ కాలేజీ డైరెక్టర్ ఆదర్శ్ మాట్లాడుతూ,**

"విద్య అనేది ఉద్యోగం కోసం మాత్రమే కాదు,మంచి మనిషిగా ఎదగడానికి అవసరమైన పునాది. ఈ పాఠశాల విద్యార్థుల్లో ఆ విలువలను నాటుతోంది" అని ప్రశంసించారు. శింగనమల నియోజకవర్గం అపుష్మ ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ,"గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇలాంటి నాణ్యమైన విద్యా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. పిల్లల సమగ్రాభివృద్ధికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కలిసికట్టుగా పనిచేయాలి" అని సూచించారు. యాజమాన్యం స్పందన పాఠశాల వ్యవస్థాపకులు యనమల మునిరెడ్డి,తేజోవంత్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ,విద్యతో పాటు నైతిక విలువలు,క్రమశిక్షణ, సాంస్కృతికాభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం కృషి చేస్తామని వెల్లడించారు. బహు మతుల ప్రదానం -- తల్లిదండ్రుల ఆనందం కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రదర్శనలను చూసి ఆనందభాష్పాలు తెలిపారు. పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తూ,పిల్లల భవిష్యత్తు కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. మొత్తంగా నార్పలలో విద్యా వైభవానికి శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వార్షికోత్సవం నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

## 6న నగరంలో మానవహారం

**అనంతపురం, మేజర్ న్యూస్ మార్చి 04:** ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖుమేని మృతికి నివాళులు అర్పిస్తూ యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో ఈనెల 6వ తేదీన శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నగరంలో సప్తగిరి సర్కిల్ నందు హత్య ఉదంతానికి నిరసనగా శాంతియుత మానవహారం నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ జేఏసీ చైర్మన్ జాఫర్ తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీయపరమైన పార్టీలపరమైన విధానంతో కాకుండా కేవలం ప్రపంచవ్యాప్తంగా శాంతియుతమైన వాతావరణం నెలకొల్పేందుకు తమ వంతు బాధ్యతగా సామ్రాజ్యవాదులు చేస్తున్న దాడులకు నిరసనగా శాంతియుత ర్యాలీని నిర్వహించడం జరుగుతుందన్నారు. జుమా నమాజు తర్వాత ఆయా మసీదుల నుంచి ముస్లింలు సప్తగిరి సర్కిల్ కు చేరుకొని మానవహారంతో శాంతియుతంగా నిరసనను వ్యక్తం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ముస్లింలు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బీజేవైఎం జిల్లా ఐటీ సెల్ కన్వీనర్గా బండి నందకృష్ణ

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** బీజేవైఎం సత్యసాయి జిల్లా కన్వీనర్ గా బండి నందకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు సునీల్ రెడ్డి జిల్లా అధ్యక్షులు బిల్లు కుళ్లాయప్ప నుంచి నియామక ఆదేశాలు అందాయి. బిజెపి పార్టీ అభివృద్ధిలో బండి నందకృష్ణ తమ వంతు కృషి చేయడంలో భాగంగా ఈ పదవి వరించినట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. తమ నియామకానికి సహకరించిన మంత్రి సత్య కుమార్



యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బిల్లు కుళ్లాయప్ప, ధర్మవరం మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన పట్ల నమ్మకంతో తనకిచ్చిన పదవిని సద్వినియోగం చేసుకొని బీజేవైఎం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తానని నంద కృష్ణ పేర్కొన్నారు.

## కాపునాడు నాయకులకు ఘన సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఇటీవల కాపునాడు నియోజకవర్గం అధ్యక్షులు మండల అధ్యక్షులుగా నియమితులైన నరేంద్ర రాయల్, చిన్న రాయలను ఘనంగా సన్మానించారు. స్థానిక టీడీపీ నాయకులు వారిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాపు సమాజ అభివృద్ధి కోసం నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకులు సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో కాపు సామాజిక బలోపేతానికి, సామాజిక ఐక్యతకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ సీనియర్ నాయకుడు అశ్వర్థ రెడ్డి, కార్తీక్, ఈశ్వరయ్య, ప్రభాకర్, రఘు, కుమార్, అశోక్ రెడ్డి, వెంకట్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## ఘనంగా నిమ్మల విద్యా ధరణి పుట్టినరోజు వేడుకలు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలో మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి పుట్టినరోజు వేడుకలు అభిమానులు, మహిళలు, నాయకులు మధ్య ఘనంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు



జరుపుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా పలువురికి పేద, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేశారు.



## శఠగోపం దొంగలు అరెస్టు

**– వివరాలు వెల్లడించిన సిఐ పుల్లయ్య**

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సాయి బాబా గుడిలో శఠగోపం దొంగతనం ఘటనపై సీఐ పుల్లయ్య మీడియా సమావేశం నిర్వహించారు.చెరువు కట్టపై ఉన్న సాయి బాబా ఆలయంలో దేవుడి శఠగోపం దొంగతనం జరిగింది.ఘటనపై కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.ఆలయం పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి నిందితులను గుర్తించారు . 25తేదీ ఫిబ్రవరిన చెరువు కట్ట సమీపంలోని వైఎస్ ఆర్ విగ్రహం వద్ద అనుమానాస్పదంగా ఆటోలో వెళ్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు అనంతపురం సాయి నగర్‌కు చెందిన కుంతూరు మహేశ్వర్ రెడ్డి, సెకండ్ రోడ్డుకు చెందిన బళ్ళారి ఎస్ బాషా గా గుర్తించిన పోలీసులు. విచారణలో వారు శఠగోపాన్ని దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. నిందితుల వద్ద నుంచి శఠగోపాన్ని స్వాధీనం చేసుకున్నారు . దొంగిలించిన శఠగోపం విలువ సుమారు రూ. లక్ష వరకు ఉంటుంది.కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు .ఈ దర్యాప్తును ఛేదించిన ఎస్ఐ రామ్ ప్రసాద్, కానిస్టేబుల్ వారధి, శ్రీకాంత్, వలి తదితర సిబ్బందిని సీఐ పుల్లయ్య అభినందించారు.

## పలు గ్రామాల్లో అక్షర ఆంధ్ర ఉల్లాస్ ప్రీ ఫైనల్ పరీక్ష ఏర్పాటు

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మం డలం రాయలచెరువు గ్రామం రామరాజుపల్లి గ్రామాలలో అక్షర ఆంధ్ర ఉల్లాస్ ప్రీ ఫైనల్ ఎక్సామ్ జరిగింది. ఈ పర్యవేక్షణలో భాగంగా అభ్యాసకులు మరియు వాలంటీర్ టీచర్స్ విద్య బోధన కేంద్రాలను వయోజన విద్య ఉప సంచాలకులు ఎస్ వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్ యం లక్ష్మీనారాయణ, డిప్యూటీ యంపిడిఓ కాంతమ్మ, డబ్ల్యూఈ ఏ ఎస్, వెలుగు సిబ్బంది చంద్ర శేఖర్, ఎపియం మరియు సిసి లు సుధాకర రావు, పుల్లయ్య, పద్మావతి విఓఏలు లలిత, దేవి పాల్గొనడం జరిగింది.









## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన అత్యవసరం

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మండలం గుబనపల్లి గ్రామంలో 01 న జరిగిన రోడ్డు ప్రమాదం దృష్ట్యా ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించిన అధికారులు. భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డిఎస్పి రవికుమార్,డీఈ రాధిక, ఏఈ కుళ్లాయి రెడ్డి, పట్టణ సిఐ హరినాథ్ పాల్గొన్నారు.



## సివిల్స్ ప్రిపరేషన్ విద్యార్థికి ప్రోత్సాహం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జెఎన్టియుఏ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంసిఏ రెండవ సంవత్సరం చదుతున్న విద్యారి టి. అనీష్ సివిల్స్కు ప్రిపేర్ అవుతోంది. ఆన్లైన్ క్లాసులకు అటెండ్ అయ్యేందుకు ఇబ్బందులు పడుతున్న దృశ్యా, విషయం తెలుసుకున్న కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి బుధవారం విద్యార్థికి ప్లాంజరీ పౌండేషన్ తరుపున ల్యాప్టాప్ ను తన చేతుల మీదుగా అందజేశారు. ఈ విద్యార్థిని సివిల్ సర్వీసెస్లో మంచి ర్యాంక్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనేక ఉపాధ్యక్షుడు విశ్రాంత ఆచార్య వి.శంకర్ పాల్గొన్నారు.



## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి రాయలచెరువు గ్రామం లీలావతి వృద్ధాశ్రమం నందు బుధవారం కొత్తూరు రాజ్ కుమార్ వృద్ధులకు అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ప్రతి సంవత్సరము తమ సంఘము తరఫున ఇలా వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించనున్నట్లు రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, లాలప్ప ఆశ్రమ వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.